


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

వైసీపీ మోసాలు, లీలాలు ఎండగడుతున్న ఈనాడు ని ఓ నియంతలా జగన్ వేధించి భయపెట్టాలని చూస్తున్నారు. తనకు భజన చేసే మీడియాకు మాత్రం అమిత ప్రాధాన్యం ఇస్తున్నారు. జర్నలిజం, సాహిత్యం, విద్యల్లో రామోజీరావు చేసిన సేవలకు భారదేశ రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ లభించింది. అలాంటి మహోన్నత వ్యక్తి లక్ష్యంగా వైసీపీ కుట్రపూరితంగా చేస్తున్న దాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2539.5 కి.మీ.**

21-8-2023 నడిచిన దూరం: **13.7 కి.మీ.**

### వ్యవస్థల ధ్వంసంలో ఆరితేరిన జగన్ ఇప్పుడు మీడియాపై పడ్డారు

# కక్ష పూరితంగానే మార్గదర్శిపై దాడులు: చంద్రబాబు



అమరావతి: వ్యవస్థల ధ్వంసంలో అరితేరిన జగన్ ఇప్పుడు మీడియాపై పడ్డారని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. ప్రజాస్వామ్యానికి మీడియా నాలుగో స్తంభంలాంటిది. నియంతలా మారిన జగన్ చివరికి మీడియాను వేధించే స్థాయికి దిగజారారు.

మీడియా తనకు భజన చేయాలని జగన్ భావిస్తున్నారు. తనను స్తుతించే మీడియాను ప్రోత్సహిస్తూ.. ప్రభుత్వం చేసే తప్పులను, కుంభకోణాలను ఎత్తిచూపుతున్న ఈనాడును జగన్ వేధిస్తున్నారు. పాలనలో వైఫల్యాలు, ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతతో జగన్‌లో ఫ్రస్టేషన్ పెరిగిపోయి, 60 సంవత్సరాలుగా తెలుగు ప్రజలకు సేవలందిస్తున్న మార్గదర్శి వంటి సంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతున్నారన్నారు. సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న మార్గదర్శి సంస్థకు ప్రజల్లో ఎంతో మంచిపేరు ఉంది. రామోజీరావుపై వైసీపీ వేధింపులను తీవ్రంగా ఖండిస్తున్నా. రామోజీరావు విలువలు, సిద్ధాంతాలకు విలువ ఇచ్చే వ్యక్తి. పద్మవిభూషణ్ వంటి అత్యున్నత పురస్కారం అందుకున్న వ్యక్తి. జర్నలిజం, సాహిత్యం, విద్యారంగాల్లో ఆయన చేసిన కృషిని గుర్తించి దేశ రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ ఇచ్చారు. రామోజీరావును ఇబ్బంది పెట్టేందుకు జగన్ శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా విఫలం కాక తప్పదు. చెడుపై ఎప్పుడూ మంచిదే అంతిమ విజయమని చంద్రబాబు ట్వీట్ (ప్రస్తుతం X )చేశారు.

### లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన యార్లగడ్డ



2

# సబ్‌ప్లాన్‌తో బీసీలకు న్యాయం చేసింది టీడీపీ!




- బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తాం
- జగన్ పాలనలో కీలకపదవులన్నీ ఒకే వర్గానికి
- అధికారంలోకి వచ్చాక శాశ్వత కులధృవీకరణ పత్రాలు
- బీసీలతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్

4


**లోపలి పేజీల్లో..**

వైసీపీని రాష్ట్రం నుంచి గెంటేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు : యనమల — 7

సీఎం ప్రసంగంలో అబద్ధాలు, దుష్ప్రచారం: అశోక్‌బాబు — 9

లోకేష్‌ను విమర్శించే స్థాయి వెల్లంపల్లికి లేదు : దూండీ రాకేశ్ — 8


## దొంగ ఓట్లనే నమ్ముకున్న జగన్: బొండా

- రాష్ట్రంలో దొంగఓట్ల సృష్టి, టీడీపీ ఓట్ల తొలగింపుకోసం సజ్జల నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థ
- ఓటర్ల జాబితాలో తప్పిదాలకు పాల్పడే అధికారులకు శిక్ష తప్పదు
- ఇప్పటికే ఉరవకొండ నియోజకవర్గంలో తప్పుచేసిన అధికారులు సస్పెండ్ అయ్యారు

8

### ఉరవకొండలో ఓట్ల తొలగింపు వ్యవహారంలో

# మరో ఉన్నతాధికారిపై వేటు

**నిబంధలను ఉల్లంగిస్తున్న అధికారుల్లో ఆందోళన**

మరావతి: అనంతపురం జిల్లా ఉరవకొండలో ఓట్ల తొలగింపు వ్యవహారంలో మరో ఉన్నతాధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. అనంతపురంలో నాడు జడ్పీ సీఈఓగా ఉన్న శోభా స్వరూపారాణీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటికే ఈ వ్యవహారంలో అనంతపురం జడ్పీ సీఈఓ భాస్కర్ రెడ్డి సస్పెన్షన్ గురికాగా, భాస్కర్ రెడ్డికి ముందు అదే స్థానంలో పనిచేసిన స్వరూపా రాణీ పైనా సస్పెన్షన్ వేటు పడింది. గతంలో అనంత జడ్పీ సీఈఓగా పని చేసిన సమయంలో ఉరవకొండ నియోజకవర్గంలో అక్రమంగా ఓట్ల తొలగింపునకు బాధ్యురాలిని చేస్తూ ఆమెను సస్పెండ్ చేశారు. స్వరూపా రాణి ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఈటీసీ లో గెజిటెడ్ ఇన్ స్ట్రక్టర్‌గా పనిచేస్తున్నారు. 2021లో అనంతపురం జడ్పీ సీఈఓగా పని చేసిన సమయంలో అక్రమంగా 1796 ఓట్ల తొలగింపుపై తాజాగా చర్యలు తీసుకున్నారు. ఉరవకొండ టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఫిర్యాదు మేరకు విచారణ జరిపి కేంద్ర ఎన్నికల సంఘం అదేశాలు ఇచ్చింది. తాజా చర్యలతో అధికార పార్టీ కోసం నిబంధనలకు విరుద్ధంగా పని చేసిన అధికారుల్లో తీవ్ర కలవరం రేగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఓట్ల తొలగింపు పాపం తమ మెడకు చుట్టుకుంటుందని అధికారులు ఆందోళనకు గురవుతున్నారు.

## మిత్రమా స్వాగతం!

- చంద్రయాన్-2 ఆర్బిటర్‌తో ల్యాండర్ విక్రమ్ అనుసంధానం
- రేపు సాయత్రం 5.20 నుండి ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ ప్రత్యక్ష ప్రసారం
- 6.04 గంటలకు చంద్రుడిపై కాలుమోపనున్న ల్యాండర్ విక్రమ్

9

# గన్నవరంలో యువగళానికి జనం బ్రహ్మరథం

## అడుగడుగునా యువనేతకు నీరాజనాలు | నేడు అవుటపల్లి బహిరంగసభలో లోకేష్ ప్రసంగం











గన్నవరం: రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు గన్నవరంలో జనం బ్రహ్మరథం పట్టారు. 190వ రోజు యువగళం పాదయాత్ర గన్నవరం నియోజకవర్గం నిడమానూరు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. దారిపొడవునా యువనేత లోకేష్ కు సంఘీభావంగా జనం భారీగా రోడ్లపైకి వచ్చారు. మహిళలు హారతులు పడుతూ, దిష్టితీస్తూ యువనేతను స్వాగతించారు. భారీ గజమాలలతో అభిమానులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో గన్నవరం రహదారులు కిక్కిరిసిపోయాయి. వివిధవర్గాల ప్రజలు యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. పెరిగిన నిత్యావసరాల ధరలు, విద్యుత్ చార్జీలు భారంగా మారయని ఆవేదన వ్యక్తంచేశారు. మరికొద్దినెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం ధరలను అదుపుచేస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు. యువనేతతో ఫోటోలు దిగేందుకు యువతీయువకులు పోటీపడ్డారు. నిడమానూరు నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర గూడవల్లి సెంటర్, కేసరపల్లి, గన్నవరం ఎయిర్ పోర్టు, గన్నవరం చెరువు, గాంధీబొమ్మ సెంటర్ మీదుగా చినఅవుటపల్లిలోని విడిది కేంద్రానికి చేరుకుంది. యువనేత వెంట నూతనంగా పార్టీలో చేరిన యార్లగడ్డ వెంకట్రావు, ఉమ్మడి కృష్ణాజిల్లా నేతలు కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణ, పంచుమర్తి అనూరాధ, బోండా ఉమ తదితరులు ఉన్నారు. 190వ రోజు యువనేత లోకేష్ 13.7 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర2539.5 కి.మీ. మేర పూర్తయింది. మంగళవారం సాయంత్రం అవుటపల్లిలో నిర్వహించే భారీ బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగించనున్నారు.





## లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన యార్లగడ్డ

అమరావతి: వైసీపీకి గుడ్‌బై చెప్పిన యార్లగడ్డ వెంకట్రావ్ టీడీపీలో చేరారు. సోమవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో యార్లగడ్డ తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. పసుపు కండువా కప్పి యార్లగడ్డను లోకేశ్ పార్టీలోకి సాదరంగా అహ్వానించారు. అనంతరం లోకేశ్‌తో యార్లగడ్డ వెంకట్రావు విడిగా సమావేశం అయ్యారు. యార్లగడ్డ టీడీపీలో చేరిన సందర్భంగా వంశీ పోవాలి యార్లగడ్డ గెలవాలి అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. మరోవైపు మంగళవారం గన్నవరంలో యువగళం భారీ బహిరంగ సభ జరుగనుంది. దాదాపు 2 లక్షల మంది బహిరంగ సభకు హాజరయ్యేలా తెలుగుదేశం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమయంలో యార్లగడ్డ చేరిక పార్టీకి అదనపు బలం చేకూర్చిందని తెలుగుదేశం శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## హెచ్‌సిఎల్ కంపెనీ వద్ద యువనేత సెల్ఫీఛాలెంజ్

### చేపలదుకాణాలు, మాంసం కొట్లు కాదు... అసలుసిసలైన అభివృద్ధి అంటే ఇదీ జగన్!




ఇది కృష్ణాజిల్లా గన్నవరం సమీపం లోని కేసరపల్లి వద్ద 2018లో నేను ఐటి మంత్రిగా ఉన్నపుడు తెచ్చిన హెచ్ సిఎల్ సాఫ్ట్ వేర్ కంపెనీ. రూ.750 కోట్లతో ఏర్పాటైన ఈ సంస్థ 10వేల మందికి ఉద్యోగాలు కల్పించే సామర్థ్యంతో ఏర్పాటైంది. జగన్ మాదిరి మేం చదువుకున్న యువతతో చేపల దుకాణాలు, మటన్ మార్టులు పెట్టించలేదు, గంజాయి బానిసలుగా మార్చి మత్తులో ముంచలేదు. రాష్ట్రంలో వేలాదిమందికి ఉపాధి కల్పించే పరిశ్రమలను జె-ట్యాక్స్ కోసం పక్కరాష్ట్రాలకు తరిమేయలేదు. అభివృద్ధికి బ్రాండ్ చంద్రబాబుగారైతే, అరాచకానికి, విధ్వంసానికి కేరాఫ్ జగన్మోహన్ రెడ్డి!

# సబ్ ప్లాన్ తో బీసీలకు న్యాయం చేసింది టీడీపీ!

గన్నవరం: బీసీలను పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసింది టీడీపీ. బీసీలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది, కీలకమైన పదవులు, శాఖలు బీసీలకు ఇచ్చింది టీడీపీ. స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్లు, జనతా వస్త్రాలు, ఆదరణ పథకం పెట్టింది టీడీపీ అని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం నిడమానూరు శివారు క్యాంప్ సైట్ లో బీసీ సామాజికవర్గ ప్రతినిధులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ...జగన్ సంక్షేమ కార్యక్రమాలకు ఇచ్చే నిధులు బీసీల ఖాతాలో రాస్తున్నాడు.మేము ఆ తప్పుచెయ్యం.బీసీలను పేదరికం నుండి బయటకు తీసుకొచ్చే విధంగా సబ్సిడీ రుణాలు ఇస్తాం. టీడీపీ హయాంలో కుల వృత్తులను కాపాడటానికి ఆదరణ పథకం అమలు చేసాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తాం. దామాషా ప్రకారం జనాభా ప్రాతిపదికన ప్రత్యేక స్మశానాలు ఏర్పాటుకు భూములు కేటాయిస్తాం.



### బీసీలపై తప్పుడు కేసులతో వేధింపులు

జగన్ అధికారంలోకి వచ్చాక కీలక పదవులు అన్ని ఒకే సామాజిక వర్గానికి ఇచ్చారు. బీసీలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. బీసీలపై 26వేల తప్పుడు కేసులు బనాయించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనేబీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. జగన్ పాలనలో బీసీలకు 10శాతం రిజర్వేషన్లు రద్దుచేశాడు.టీడీపీ హయాంలో అన్ని కీలక పదవులు బీసీలకు ఇచ్చాం. ఒక్కసారి బీసీలు అంతా ఆలోచించాలి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదరణ పథకం తీసుకొస్తాం. కుల వృత్తులు కాపాడటమే లక్ష్యంగా నైపుణ్య శిక్షణ, అధునాతన పనిముట్లు అందజేస్తాం.

### దామాషా ప్రకారం ఉపకులాలకు నిధులు

ఎంబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది టీడీపీ. నిధులు కేటాయించింది టీడీపీ. నిధులు, విధులు లేని కార్పొరేషన్లు జగన్ ఏర్పాటు చేసాడు. బీసీ శాఖ మంత్రి పేషీ లో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వలేని దుస్థితి జగన్ పాలనలో ఉంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన దామాషా ప్రకారం ఉపకులాలకు నిధులు కేటాయిస్తాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చి జగన్ మోసం చేసాడు. అలాగే ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేసే వారిని కూడా రెగ్యులరైజ్ చేస్తానని మోసం చేసాడు. దీని పై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల సంక్షేమం కోసం తలనీలాలపై వచ్చే ఆదాయంలో పదిశాతం నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఖర్చు చేస్తాం. జగన్ పాలనలో గీత కార్మికులు సంక్షోభంలో ఉన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రన్న భీమాపథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేస్తాం. నీరా కేఫ్‌లు ప్రారంభిస్తాం. లిక్కర్ షాపుల్లో వాటా కల్పిస్తాం.



### టీడీపీ వల్లే బీసీలకు న్యాయం

జగన్ బీసీల గురించి మాట్లాడుతున్నాడు అంటే దానికి కారణం టీడీపీ. చిత్తూరు జిల్లాలో నా మీటింగ్‌లో కూర్చున్న వ్యక్తిని తీసుకెళ్ళి ఎమ్మెల్సీ ఇచ్చాడు. టీడీపీ బీసీల వేదిక, అందుకే జగన్ కి భయం. జగన్ రజక సోదరులకు ఎమ్మెల్సీ ఇస్తానని మోసం చేసాడు.

టీడీపీ హామీ ఇవ్వక పోయినా దువ్వారపు రామారావుకి ఎమ్మెల్సీ ఇచ్చాం. వైసీపీ వాళ్లు దోబీ ఘాట్స్ కబ్జా చేస్తున్నారు. టీడీపీ హయాంలో దోబీ ఘా ట్స్ అభివృద్ధిచేసాం. జగన్ విధ్వంస పాలన వలన ఎవరికి ఉద్యోగాలు రాని పరిస్థితి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.

### కుల వృత్తులను కాపాడింది టీడీపీ: మాజీమంత్రి కొల్లు

కుల వృత్తులను కాపాడింది టీడీపీ. కుల వృత్తులను ఆదరణ పథకం తీసుకొచ్చి రక్షించింది చంద్రబాబు. ఉప కులాలకు కూడా న్యాయం జరగాలి అని సాధికార సమితి లు ఏర్పాటు చేసింది నారా లోకేష్. జగన్ ప్రభుత్వం బీసీ సామాజిక వర్గం ప్రతినిధులను వేధిస్తుంది.

### ముఖాముఖి సమావేశంలో బీసీలు మాట్లాడుతూ...

విధులు, నిధులు లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేసి జగన్ బీసీ లకు అన్యాయం చేసాడు.బీసీ సర్టిఫికేట్లు రాక ఇబ్బంది పడుతున్నాం. బీసీ యువతకు ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నాం. జగన్ నాయీ బ్రాహ్మణులను మోసం చేసాడు. దేవాలయాల్లో పనిచేసే మమ్మలని రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసాడు. మీరు మాకు న్యాయం చెయ్యాలి. నాయీ బ్రాహ్మణులకు ఆరోగ్య భద్రత, ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలి. గీత కార్మికులకు జగన్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది.వృత్తి, ఆరోగ్య భద్రత కల్పించాలి. రజక సోదరులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దేవాలయాల్లో దోబీ పనులు రజకులు ఇవ్వాలి. వైసీపీ వాళ్ళు దోబీ ఘాట్స్ కూడా కబ్జా చేస్తున్నారు.




















# చేతివృత్తుల ప్రదర్శన

నిడమానూరు శివారు క్యాంప్ సైట్ బీసీ సామాజికవర్గం ప్రతినిధులతో ముఖాముఖి సందర్భంగా వివిధచేతివృత్తిదారులు తాము తయారుచేసే వస్తువుల ప్రదర్శనను ఏర్పా టుచేశారు. కుల వృత్తులవారి ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించి వారు పడుతున్న కష్టా లను యువనేత అడిగి తెలుసుకున్నారు. రజక, నూర్ బాషా - దూదేకుల, కుమ్మరి, నాయీ బ్రాహ్మణ, ఎం.బి.సి, మహేంద్ర, యాదవ, మత్స్యకార, ముదిరాజ్, వడ్డెర, విశ్వ బ్రాహ్మణ, సగర, కలంకారీ, చేనేత కుల వృత్తుల ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ప్రతి స్టాల్ దగ్గరా ఆగి వారు ఎదు ర్కొంటున్న సమస్యలు, టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చెయ్యాల్సిన సంక్షేమ కార్యక్రమాల గురించి కులవృత్తి దారుల అభిప్రాయాలను తీసుకున్నారు.































# ఆధ్యాత్మిక కేంద్రం.. వ్యాపార సంస్థ కాదు

ప్రపంచంలో ఒక్కొక్క మతానికి ఒక్కో ప్రాంతం విశిష్టతను సంతరించుకున్నాయి. ముస్లింలకు మక్కా, క్రిష్టయన్లకు వాటికన్ సిటీ, హిందువులకు తిరుపతి ప్రసిద్ధి గాంచాయి. గత నాలుగేళ్ల జగన్ రెడ్డి పాలనలో తిరుమల తిరుపతి పవిత్రతను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. టీటీడీ కేవలం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే పరిమితమైనది కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు అత్యంత పవిత్రమైన ప్రాంతం తిరుమల. టీటీడీ బోర్డును రాజకీయ వ్యాపార కేంద్రంగా మార్చారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా టీటీడీ బోర్డు సభ్యుల సంఖ్య 81కి చేర్చారు. చట్టప్రకారం టీటీడీ ఛైర్మన్ తో సహా 29 మంది సభ్యులు మాత్రమే ఉండాలి. కానీ మొత్తం 81 మందితో బోర్డును నింపారు. ఇది చట్టవిరుద్ధమని భావించిన భక్తులు హైకోర్టును ఆశ్రయించడంతో అహ్వానితులుగా ఉన్న 50 మందిని రద్దు చేశారు. జగన్ రెడ్డిపై ఉన్న సీబీఐ, ఈడీ కేసులు, వివేకానంద రెడ్డి హత్య కేసుల నుంచి బయట పడటానికి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను, సీబీఐ డైరెక్టర్‌ను ప్రసన్నం చేసుకోవడానికి అత్యంత పవిత్రమైన టీటీడీ బోర్డును స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు తాకట్టు పెట్టే ప్రయత్నాలు చేశారని భక్తులు భావిస్తున్నారు.

తిరుమలకు వచ్చే భక్తులకు సరైన భద్రత కల్పించడంలో టీటీడీ బోర్డు పూర్తిగా విఫలమైంది. క్రూరమృగాల నుంచి రక్షణ కోసం ప్రతి భక్తుడికి ఒక చేతికర్రను ఇచ్చే పథకాన్ని రూపొందించారు. అయితే ఆ కర్రపై జగన్ రెడ్డి ఫోటో పెట్టడమే విచిత్రంగా ఉంది. ఇది శ్రీవారిని అవమానించడం కాదా? ఫోటోలు, రంగుల పిచ్చికి ఇది పరాకాష్ట. అయినదానికి, కానిదానికి ప్రతిదాని నుంచి ప్రచారాన్ని ఆశించడం మన దౌర్భాగ్యం. జగనన్న చేతికర్ర పథకం ప్రజల్లో నవ్వులపాలైంది. ఇలాంటి ఆలోచనలు తుగ్లక్ లకు మాత్రమే వస్తాయి. చేతికర్ర క్రూరమృగాల నుంచి ఏ మేరకు కాపాడుతుంది? భక్తుల రక్షణకు ఇంతకంటే ఉన్నతమైన ఆలోచనలు టీటీడీ బోర్డుకు, ముఖ్యమంత్రికి రాకపోవడం దురదృష్టకరం. అలిపిరి నుంచి కాలినడకన వెళ్తున్న ఆరేళ్ల చిన్నారిపై చిరుత దాడి చేసి చంపేయడం ప్రతిఒక్కరిని ఆందోళనకు గురిచేసింది. రెండు నెలల వ్యవధిలో చిరుత రెండుసార్లు దాడి చేసింది. జూన్ నెలలో ఓ బాలుడిపైనా చిరుత దాడి చేసింది. ఇలాంటి దాడులు జరిగినప్పుడు హడావుడి చేయడం, అరకొర చర్యలు మినహా భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు లేవు. చిన్నారి మృతికి రూ.10 లక్షల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అలిపిరి మార్గంలో రోజూ 20వేల మంది భక్తులు వస్తున్నారు. వన్యప్రాణుల సంచారం ఉందని తెలిసినా చర్యలు శూన్యం. తిరుమల తిరుపతి దేవస్థానానికి వేలకోట్ల అదాయం వస్తున్నా.. భక్తులకు సరైన రక్షణ ఏర్పాట్లు కల్పించేందుకు మీనమేషాలు ఎందుకు లెక్కిస్తున్నారు?

అనేక వివాదాస్పదమైన నిర్ణయాలతో టీటీడీ ప్రతిష్టను రోజురోజుకూ దిగజారుస్తున్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు పలు సేవలు ఉచితంగా అందించేవారు. ఇప్పుడు నిధులు దుబారా చేస్తూ అయా పనులను ఏజెన్సీలకు అప్పగించి కోట్లాది రూపాయలు దోచిపెడుతున్నారు. ప్రముఖులను ప్రసన్నం చేసుకోవడానికి వెంకన్న ప్రసాదాన్ని, శేష వస్త్రాలను విచ్చలవిడిగా పంచుతున్నారు. శ్రీవారి దర్శనం కోసం శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు చట్టవిరుద్ధం. శ్రీవారి దర్శనానికి ఇప్పటికే వివిధ రకాల టికెట్లు అందుబాటులో ఉండగా.. ట్రస్ట్ పేరుతో దర్శనానికి రూ.10వేలతో ప్రత్యేకంగా ఎందుకు టికెట్ పెట్టాల్సి వచ్చింది? శ్రీవాణి ట్రస్ట్ పై ఇప్పటివరకు ఎందుకు ఆడిట్ జరగలేదు? ట్రస్ట్ మొదలు పెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎంతమంది టికెట్లు కొనుగోలు చేశారో, ఎంత డబ్బు వసూలైందో కూడా లెక్కలు లేవు. కనీసం టికెట్లు కొనుగోలు చేసిన భక్తులకు తొలుత రశీదులు కూడా ఇవ్వలేదు. దీనిపై ప్రతిరోజూ ఆరోపణలు వస్తున్నా దేవదాయ శాఖ మంత్రి నుంచి గాని, టీటీడీ ఛైర్మన్ నుంచి గాని సరైన స్పందన లేదు. శ్రీవాణి ట్రస్ట్ నిధులు దారిమళ్లుతున్నాయనే అనుమానం భక్తుల్లో ఉంది. ప్రశ్నించిన వారిపై కేసులు పెడతామని బెదిరిస్తూ తప్పించుకు తిరుగుతున్నారు. టీటీడీ నిధులను రాజకీయంగా వాడుకుంటూ ఎమ్మెల్యేలకు కోటాగా ఇస్తున్నారు. టీటీడీ భూములు విక్రయించేందుకు కుట్ర పన్నారు. శ్రీవారి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన నిధులను జగన్ రెడ్డి అవినీతి కోసం దారిమళ్లిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులకు ఆరాధ్య దైవమైన తిరుమల శ్రీవారిని భక్తులకు దూరం చేసేలా టీటీడీ బోర్డు నిర్ణయాలు ఉన్నాయి. తిరుమల కొండపై పదేపదే అద్దెలు పెంచడం, అర్జిత సేవల రుసుములు విపరీతంగా పెంచారు. టోల్, లడ్డు, చివరకు వాటర్ బాటిల్ ధరలనూ వదలకుండ నిలువుదోపిడీ చేస్తున్నారు. లడ్డూల్లో నాణ్యత కూడా బాగా లోపించింది. నెయ్యి, ఇతర ముడి సరుకుల కొనుగోళ్లలో కూడా అక్రమాలు చోటుచేసుకున్నాయి. లాభాపేక్ష లేకుండా భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాల్సింది పోయి వెంకన్నను, తిరుమల కొండను ఆదాయ వనరుగా మార్చారు. ఆర్టీసీ ఛార్జీలను సైతం పదేపదే పెంచడంతో భక్తులపై అదనపు భారం పడింది. భక్తులు తిరుమల కొండకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి తీసుకువచ్చారు. నాలుగేళ్లుగా శ్రీవారికి భక్తులు ఇస్తున్న కానుకలకు సరైన లెక్కలు లేవు. పింక్ డైమండ్‌పై దుష్ప్రచారం చేశారు. ఇప్పుడు ఆ పింక్ డైమండ్ ఎవరి జేబులో ఉందో తేల్చాలి కదా? పింక్ డైమండ్ విషయంలో కోర్టులో వేసిన దావాను సైతం ఉపసంహరించుకునే ప్రయత్నం చేశారు. తిరుమలలో అన్యమతస్థుల నియామకం, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, తిరుమల కొండపై అన్యమత గుర్తులు, టీటీడీ వెబ్ సైట్‌లో అశ్లీల లింక్‌లు వంటి అనేక ఘటనలు తిరుమల పవిత్రతను దెబ్బతీశాయి. విచ్చలవిడిగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు తిరుమల కొండపై లభ్యమవుతున్నాయి. తిరుమలను సందర్శించిన ప్రతిసారి వైసీపీ నాయకులు రాజకీయ ప్రకటనలు చేసేవారు. మంత్రులు, శాసన, పార్లమెంట్ సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా వందల మంది అనుచరులను వెంటబెట్టుకుని వచ్చి వారందరికీ ప్రముఖులతో సమానమైన వీఐపీ దర్శనాలు యథేచ్ఛగా చేపిస్తున్నారు. దీంతో సామాన్య భక్తులు గంటలకొద్దీ క్యూలైన్లలో పడిగాపులు కాస్తూ తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారు. మరికొంత మంది వైసీపీ ప్రజాప్రతినిధులు ఏకంగా దర్శనం టికెట్లను అక్రమ మార్గంలో అమ్మకానికి పెడుతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వెంకన్నను పూజిస్తారు. దేవస్థానంపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ఉద్దేశపూర్వకంగా దెబ్బతీస్తున్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇప్పటివరకు తిరుమల తిరుపతి దేవస్థానానికి సతీసమేతంగా వెళ్లలేదు. స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించేప్పుడు సతీసమేతంగా వెళ్లడం ఆచారం. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వెళ్లినప్పుడు డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధన ఉన్నప్పటికీ వాటిని ఏమాత్రం గౌరవించడం లేదు. ఆచారాలను మంటగలుపుతూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. జగన్ రెడ్డి తన సొంత సామాజిక వర్గానికే టీటీడీ ఛైర్మన్ పదవి అప్పజెప్పారు. మొన్నటివరకు స్వయనా బాబాయి వైవీ సుబ్బారెడ్డికి, తాజాగా సొంత సామాజికవర్గానికి చెందిన కరుణాకర్ రెడ్డికి కట్టబెట్టారు. ప్రస్తుతం ఛైర్మన్ గా నియమితులైన కరుణాకర్ రెడ్డి క్రిష్టియన్ అని, ఆయన ఇంట్లో జరిగిన వివాహ వేడకలు క్రిష్టియన్ పద్ధతిలో జరిపించినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన రాడికల్ ఉద్యమాల్లో పనిచేశారు. దేవుడి పట్ల, హిందూ మతం పట్ల నమ్మకం లేని వ్యక్తి ఛైర్మన్ కావడంపై భక్తులు విస్మయానికి గురవుతున్నారు. గత ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సతీమణి కూడా బైబిల్ చేతపట్టుకుని క్రిష్టియన్ మత ప్రచారానికి, బోధనలకు తరచూ హాజరయ్యేవారు. జగన్ రెడ్డి అన్ని సంప్రదాయాలను తుంగలో తొక్కి తన ఇష్టానుసారంగా ఛైర్మన్ లను నియమిస్తున్నారు. టీటీడీ బోర్డు కార్యనిర్వహణ అధికారిగా సీనియర్ ఐఏఎస్‌ను నియమించాల్సి ఉండగా.. ధర్మారెడ్డికి ఎలా బాధ్యతలు అప్పగిస్తారు? ఈవో ధర్మారెడ్డి ఢిల్లీ, హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో ప్రముఖులను ప్రసన్నం చేసుకోవడానికి, రాజకీయ పైరవీలు చేయడానికి జగన్ రెడ్డి తరపున ఏజెంట్ గా పనిచేస్తున్నారు. ఈవో ధర్మారెడ్డి వంటి లాబీయిస్టులు అన్ని మేనేజ్ చేస్తున్నారు. ఎంపీ రఘురామకృష్ణం రాజు కస్టోడియల్ టార్చర్‌లో కూడా ఆయన మిలటరీ ఆసుపత్రిలో వైద్యులను ప్రాభావితం చేసేందుకు ప్రయత్నించారు.

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏ మతాన్ని ఆదరించినా, ఏ దేవుడుని పూజించినా హిందూ మత సంప్రదాయాలను కూడా గౌరవించాల్సిన బాధ్యత ఉంది. అర్హత ఉన్న వ్యక్తులను టీటీడీ ఈవోగా, ఛైర్మన్‌గా నియమించాలి. సినిమా టికెట్ల ధరల పెంపు విషయంలో పేదవారికి అందుబాటులో ఉండాలని చెప్పిన ముఖ్యమంత్రి... మరి కోట్లాదిమంది భక్తులు వచ్చే తిరుమలలో ధరల భారం లేకుండా చూడాలి కదా? లాభాపేక్ష లేకుండా భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాలి. టీటీడీ వ్యాపార సంస్థ కాదు.. అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రం. అందుకు తగినట్లుగా దేవస్థానం పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. శ్రీవాణి నిధులు, భక్తులు ఇస్తున్న కానుకలను పారదర్శకంగా ప్రజల ముందు ఉంచాలి. సరైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి భక్తుల్లో ఉన్న భయాన్ని తొలగించాలి. సామాన్య భక్తులకు ప్రాధాన్యత కల్పిస్తూ వీఐపీలను నియంత్రించాలి. వెంకన్నపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.

## 20 ఏళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న అవినీతి కేసులు ఎన్నంటే..?

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సీబీఐ దర్యాప్తు చేసిన 6,841 అవినీతి కేసులు వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిల్లో 300కి పైగా కేసుల విచారణ 20 ఏళ్లకు పైబడి సాగుతూనే ఉంది. ఈ మేరకు కేంద్ర విజిలెన్స్ కమిషన్ తన వార్షిక నివేదికలో వెల్లడించింది.

**సీవీసీ వెల్లడించిన గణాంకాల ప్రకారం..**

మొత్తం కేసుల్లో 313 కేసులు 20ఏళ్లకు పైగా పలు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి.

2,039 కేసుల విచారణ 10-20 ఏళ్లుగా సాగుతోంది.

2,324 కేసులు 5-10 ఏళ్లుగా పెండింగ్‌లోనే ఉన్నాయి.

842 కేసుల విచారణ 3-5 ఏళ్లుగా సాగుతోంది.

మూడేళ్ల కంటే తక్కువ కాలం పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య 1,323గా ఉంది.

కేంద్ర హోం శాఖ ఉద్యోగులపైనే అత్యధిక అవినీతి ఫిర్యాదులు

వీటితో పాటు, అవినీతి కేసులకు సంబంధించి 12,408 అప్పీళ్లు, రివిజన్లు సుప్రీంకోర్టు, పలు హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నట్లు సీవీసీ వెల్లడించింది. ఇందులో 417 అప్పీళ్లు 20ఏళ్ల నాటి కిందివే అని పేర్కొంది. ఇక, సీబీఐ వద్ద 692 అవినీతి కేసులు దర్యాప్తు దశలోనే పెండింగ్‌లో ఉన్నట్లు సీవీసీ తెలిపింది. ఇందులో 42 కేసులు ఐదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించింది.సాధారణంగా అవినీతి కేసుల్లో సీబీఐ కేసు నమోదైన ఏడాది లోగా దర్యాప్తు పూర్తిచేయాల్సి ఉంటుంది. అయితే, అధిక పనిభారం, సిబ్బంది కొరత, సుదూర ప్రాంతాల్లో ఉన్న సాక్షుల అడ్రస్‌లను గుర్తించి, వారిని ప్రశ్నించడం వంటి కారణాలతో సీబీఐ దర్యాప్తులు ఆలస్యమవుతున్నాయని సీవీసీ తమ నివేదికలో పేర్కొంది.

## వైసీపీని రాష్ట్రం నుంచి గెంటేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు: యనమల



ఓటు కూడా రాకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక మంత్రులు నోరు పారేసుకుంటు

అమరావతి (చైతన్యరథం): పంచాయతీ ఉప ఎన్నికల ఫలితాల ద్వారా 2024 ఎన్నికలకు ముందే వైసీపీని రాష్ట్రం నుంచి గెం టేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న సంకేతం వెల్లడయ్యిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తెలిపారు. గెలుపు కోసం దిగజారి రాజకీయాలు చేసిన చరిత్ర వైసీపీదని మండిపడ్డారు. ప్రజలు టీడీపీ పక్షాన నిలబడటాన్ని వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. వైసీపీ అభ్యర్థులకు ఒక్క ఓటు కూడా రాకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక మంత్రులు నోరు పారేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. బుర్రిపాలెంలో 15వందల 26 ఓట్ల మెజార్టీతో టీడీపీ అభ్యర్థి గెలవడమే ప్రజల్లో మార్పుకు నిదర్శనమన్నారు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా వైసీపీ దుకాణం బంద్ అవడం ఖాయమన్నారు. భవిష్యత్తులో వైసీపీ గెలుపు అనేమాటే వినే పరిస్థితి ఉండదని.. ఆ విషయం మంత్రులు గుర్తించుకోవాలని హితవు పలికారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ క్లీన్ స్వీప్ చేయడం, వైసీపీ కార్యాలయాలకు టూ లెట్ బోర్డు పెట్టుకోవడం ఖాయమని స్పష్టం చేశారు.

## విద్యాశాఖలో పనిచేస్తున్న సీఆర్‌పీలను రెగ్యులరైజ్ చేయాలి

- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి డిమాండ్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా సర్వశిక్షా అభియాన్‌లో పని చేస్తున్న 3,500 మంది క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ (సీఆర్‌పీ)లను రెగ్యులరైజ్ చెయ్యాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. వీరంతా 2011 నుంచి విద్యాశాఖలో పనిచేస్తున్నారని సోమవారం ఒక ప్రకటనలో రామగోపాల్ రెడ్డి తెలిపారు. వీరందరు బీఎడ్ పూర్తిచేసి టెట్‌లో సైతం క్వాలిఫై అయిన అభ్యర్థులన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామంటున్న ప్రభుత్వం 12 ఏళ్లు సీఆర్‌పీలుగా పనిచేస్తూ విద్యావ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న వీరిని ఎందుకు రెగ్యులరైజ్ చేయటం లేదన్నారు. వైకాపా ఎంపీ, రాజ్యసభ సభ్యులు, బీసీనేత ఆర్. క్రిష్ణయ్య తెలంగాణాలో సీఆర్‌పీలను పెర్మినెంట్ చేయాలని ఉద్యమం చేస్తున్నారు. తెలంగాణ సీఆర్‌పీలకు న్యాయం చేయా లని కోరుతున్న వైకాపా నాయకులు ఏపీలో ఉన్న సీఆర్‌పీల సమస్యలపై ఎందుకు దృష్టి పెట్టరు? క్రిష్ణయ్యకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఏపీలో సైతం వైకాపా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఇక్కడి సీఆర్‌పీలకు న్యాయం చేయాలి. వీరంతా గత టీడీపీ ప్రభుత్వంలో పెంచిన రూ.23,500 జీతంలోనే నేటికీ పనిచేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక వీరికి రూపాయి జీతం కూడా పెంచకలేదు. ప్రస్తుతం వీరితో వారి విధులకు అదనంగా విద్యాబోధన కూడా చేయిస్తున్నారు. విద్యా శాఖలో ఎంతో బాధ్యతగా, కీలకంగా పని చేస్తున్న వీరిని పర్మనెంట్ చేయాలని సోమవారం రామగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే వరకు మార్గదర్శిపై దాడులు వద్దు: హైకోర్టు

అమరావతి: మార్గదర్శి సంస్థలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే వరకు ఎటువంటి దాడులు చేయవద్దని ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మార్గదర్శి సంస్థలపై పలు ప్రభుత్వ శాఖలు తాజాగా దాడులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ దాడులను మార్గదర్శి యాజమాన్యం హైకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ఈ రోజు హైకోర్టులో విచారణకు రాగా.. మార్గదర్శి తరపున సీనియర్ న్యాయవాదులు నాగముత్తు, మీనాక్షి అరోరా వాదనలు వినిపించారు. వాదనల అనంతరం మధ్యంతర ఉత్తర్వుల కోసం హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఒకటి రెండు రోజుల్లో మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని, అప్పటి వరకు మార్గదర్శి సంస్థలపై ఎటువంటి దాడులు చేయవద్దని ప్రభుత్వ న్యాయవాదులకు హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది.

# దొంగ ఓట్లనే నమ్ముకున్న జగన్: బొండా

- రాష్ట్రంలో దొంగఓట్ల సృష్టి, టీడీపీ ఓట్ల తొలగింపుకోసం సజ్జల నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థ
- ఓటర్ల జాబితాలో తప్పిదాలకు పాల్పడే అధికారులకు శిక్ష తప్పదు
- ఇప్పటికే ఉరవకొండ నియోజకవర్గంలో తప్పుచేసిన అధికారులు సస్పెండ్ అయ్యారు
- ఓటర్ల జాబితాలో మార్పుచేర్పులు కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే జరగాలి
- జగన్‌ను నమ్ముకొని, తప్పుచేసిన అధికారులు జైలుకెళ్లక తప్పదు
- ఇష్టానుసారం ఓట్లు తొలగించడమంటే ప్రజల తీర్పుని అపహాస్యం చేయడమే



అమరావతి (చైతన్యరథం): వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దొంగఓట్లతో గెలవాలన్న కుట్రతో వైసీపీ ప్రభుత్వం, జగన్‌రెడ్డి పనిచేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు బొండా ఉమా మహేశ్వరరావు ఆరోపించారు. గతంలో తిరుపతి ఉపఎన్నికలో, గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ దొంగ ఓటర్లనే నమ్ముకుందని, అదే పంథాలో ఇప్పుడు వాలంటీర్ల ద్వారా సేకరించిన సమాచారంతో పెద్ద ఎత్తున నకిలీ ఓటర్లను సృష్టిస్తూ, మరోపక్క టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తోందని బొండా ఉమా విమర్శించారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యా లయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ బలంగా ఉన్న నియోజకవర్గాలతో పాటు, మొత్తం అన్ని నియోజకవర్గాల్లో అధికారపార్టీ దొంగ ఓట్ల సృష్టిపై దృష్టి పెట్టిందన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ అండతో అధికారులు 6 వేల ఓట్లు తొలగించారని, స్థానిక టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఇప్పటికేకేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యా దుపై స్పందించి, క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన ప్రిన్సి పల్ సెక్రటరీ స్థాయి అధికారులు నివ్వెరపోయారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా వాలంటీర్ల సాయంతో టీడీపీ, ఆ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని వారు కనుగొ న్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో జరిగిన తప్పి దాలకు బాధ్యుల్ని చేస్తూ ఒక ఎమ్మార్వో, ఐదుగురు బీఎల్వోలను సస్పెండ్ చేశారు. అనం తపురం జడ్పీ సీఈవోగా ఉన్న భాస్కర్‌రెడ్డిని ఆదివారం సస్పెండ్ చేశారు. సోమవారం శోభా స్వరూప అనే అధికారిణిని సస్పెండ్ చేశారు. బంగారు పాళ్యంలో ఒక ఎమ్మార్వో, వీఆర్వోను సస్పెండ్ చేశారు. అనేక చోట తప్పు చేసిన బీఎల్వోలపై చర్యలకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైందని బొండా ఉమా తెలిపారు.

### సజ్జల నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థ

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశంపార్టీ కార్య కర్తలు, సానుభూతిపరులు ఓట్లు తొలగించ దానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వ్యవస్థ ఏర్పాటుచేసి, సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించిందని బొండా ఉమా ఆరోపించారు. సజ్జ ల నేత్రత్వంలో ప్రభుత్వ అండదండలతో 400మంది సిబ్బందితో సదరు వ్యవస్థ పని చేస్తుండగా, క్షేత్రస్థాయిలో కొందరు ప్రభు త్వాధికారులు బరితెగించి పనిచేస్తున్నారు. ఇప్పటికే విశాఖపట్నం తూర్పు నియోజక వర్గంలో 40వేల ఓట్లు తొలగించారు. విజ యవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఇష్టా నుసారం ఒకే డోర్ నెంబర్ పేరుతో 400, 500 దొంగఓట్లు చేర్పించారు. ఆ వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవు. గుంటూరు పశ్చిమంలో ఒకే డోర్ నెంబర్‌తో 800 ఓట్లు ఉన్నాయని పత్రికల్లో వచ్చినా ఏపీ ఎన్నికల సంఘం స్పందించలేదు. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యంతోనే ఉరవకొండ నియోజకవర్గంలో జరిగిన తప్పిదాలకు బాధ్యుల్నిచేస్తూ కొందరు అధికారుల్ని సస్పెండ్ చేశారు. దేశవ్యాప్తంగా పకడ్బం దీగా ఓటరు జాబితా పరిశీలన, ఓటర్ల వెరిఫికేషన్ జరుగుతుంటే, రాష్ట్రంలో మాత్రం సజ్జల నేత్రత్వంలో ఆ ప్రక్రియ మొత్తం అప హాస్యంగా మారింది. జూలై 21 నుంచి ఆగస్ట్ 21 వరకు దేశవ్యాప్తంగా కట్టుదిట్టం గా, కచ్చితంగా ఓటర్ల జాబితా పరిశీలన, ఓటర్ల వెరిఫికేషన్ జరుగుతోంది. బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి, ప్రతి ఇంటిలో ఉన్న ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు. కానీ రాష్ట్రంలో మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు విరుద్ధంగా జరుగుతోంది. ఓట ర్ల వెరిఫికేషన్, ఓటర్ జాబితా పరిశీలన అనేది నత్తనడకన సాగుతోంది. ఒక ఇంట్లో ఉండే ఓటర్లంతా ఒకే పోలింగ్ బూత్‌లో ఓటు వేయాలనే నిబంధనను ఏపీ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టేసింది. ఓట్ల తొలి గింపులో ఫామ్ 6 నిబంధనలు అనుసరిం చడంలేదు. ఒక ఓటర్ కి రెండు ఓట్లుంటే, వాటిలో ఒకఓట్ తొలగించాలి.కానీ సదరు ఓటర్‌కు తెలియకుండా, అతన్ని సంప్రదించకుండానే ఓటు తీసేస్తున్నారు. బీఎల్వో లు, రాజకీయపార్టీల పర్యవేక్షణలో జరగా ల్సిన పనుల్ని వాలంటీర్లు, అధికారపార్టీ నేతలే చేసేస్తున్నారు. ఒకరోజులో ఎన్ని ఇళ్లు పరిశీలించి, ఎన్ని ఓట్లు చేర్చారు. ఎన్ని తొలగించారనే సమాచారం గ్రామ, మండల స్థాయి అధికారులకు తెలియకుండానే చేసేస్తున్నారు. కొన్నిచోట్ల వీఆర్వోలు, ఎమ్మార్వోలు ప్రభుత్వం చేసేది తెలిసినా ఏమీ తెలియదనే చెబుతున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, రాష్ట్రంలో ఓటర్ జాబితా పరిశీలన సక్రమంగా జరగక పోవడానికి సజ్జల, ఆయన నేత్రత్వంలోని అనధికార వ్యవస్థే కారణం. కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా పరిశీలన, బీఎల్వోల వెరిఫికేషన్ కార్యక్రమ గడువుని కొంతకాలం పొడిగించాలని పనిచేస్తున్న విజ్ఞప్తి చేశారు.

### తప్పుచేసే అధికారులు శిక్షార్హులే...

సజ్జల రామకృష్ణారెడ్డి అండతో అడ్డగోలుగా వ్యవహరించిన భాస్కర్ రెడ్డి, శోభా స్వరూప ఏమయ్యారో అధికారులు తెలుసుకోవాలి. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడటం, ఫామ్- 6, ఫామ్- 7 లో అవకతవకలకు పాల్పడటం, ఫామ్-8లో ఇష్టానుసారం మార్పులు చేయడంచేస్తే ఎవరైనా సరే శిక్షార్హులే అవుతారు. అధికారులు ఎవరైనా అధికారపార్టీ చెప్పిందని అడ్డగోలుగా వ్యవహరించవద్దని సూచిస్తున్నాం. ఓటర్ల జాబితా పరిశీలించకుండా, ఓట్ల తొలగింపు, మార్పుచేర్పులకు సంబంధించి ఎలాంటి వెరిఫికేషన్ చేయకుండా, నోటీసు ఇవ్వకుండా ఇష్టమొచ్చినట్టు పనిచేస్తే భాస్కర్ రెడ్డి, శోభాస్వరూపకు పట్టిన గతే అందరికీ పడుతుందని పనిచేస్తున్న హెచ్చరించారు.

### బరితెగించి తప్పుచేసే అధికారుల్ని టీడీపీ వదిలిపెట్టదు

ఎవరేం చెప్పినా ఖాతరు చేయకుండా, బరి తెగించి అధికారపార్టీ అడుగులకు మడుగు లొత్తి పనిచేస్తే, అలాంటి అధికారులు చేసిన తప్పులన్నీ అక్టోబర్ 7న కేంద్ర ఎన్నికల సంఘం వదిలే కొత్త ఓటర్ జాబితాలో బయటపడతాయి. ఇప్పటికే టీడీపీ గ్రామస్థాయిలో ఓటర్ల జాబితాపై దృష్టి పెట్టింది. కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక విభాగం పనిచేస్తోంది. సజ్జల ఆదేశించారనో, జగన్ రెడ్డి కరుణిస్తారనో నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే వారందరికీ కచ్చితంగా శిక్ష పడుతుంది. ఏపీలో తొలగిస్తున్న ఓట్లు.... ఓటర్ల జాబితాలో ఇష్టానుసారం జరుగుతున్న మార్పు, చేర్పులపై టీడీపీ అధినేత చంద్రబాబు ఇప్పటికే రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. త్వరలోనే ఈ వ్యవహారంపై మాట్లాడటానికి ఆయన ఢిల్లీ వెళ్లనున్నారు. అధికారపార్టీ కనుసన్నల్లో జరుగుతున్న దొంగఓట్ల తంతు సంగతి తేల్చి, తప్పుచేసిన వారందరినీ జైలుకు పంపేవరకు టీడీపీ వదిలిపెట్టదు. ఓటు తొలగించడం అంటే ప్రజల తీర్పుని అపహాస్యం చేయడమేనని అధికారులు గుర్తుంచుకోవాలి. జగన్, సజ్జల చెప్పారని, తప్పుడు ఆలోచనలతో ఉన్న అధికారులు వాళ్ల విలువైన జీవితాల్ని, వాళ్ల కుటుంబాల్ని రోడ్లపాలు చేసుకోవద్దని బొండా ఉమా హెచ్చరించారు.

# లోకేష్‌ను విమర్శించే స్థాయి వెల్లంపల్లికి లేదు

**తాడేపల్లి స్క్రిప్ట్ చదవడం తప్ప ఆర్యవైశ్యుల కష్టాలు, బాధలు తెలియవు - మండిపడ్డ టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండీ రాకేశ్**



అమరావతి(చైతన్యరథం): విజయవాడలో యువ గళం పాదయాత్ర సృష్టించిన ప్రభంజనంతో, నగం ప్రజల పాలిట శాపంగా మారిన మూడు కోతులు మీడియా ముందుకొచ్చి పిచ్చిపిచ్చిగా ప్రవర్తించాయని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండీ రాకేశ్ విమర్శించారు. వెల్లంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాశ్, మల్లాది విష్ణులు చెడు వింటూ, చెడు చూస్తూ, చెడుని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి రోశయ్యను అవమానించినా, పొట్టి శ్రీరాముల్ని విస్మరించినా మాట్లాడలేని అసమర్థుడు వెల్లంపల్లి అన్నారు. విజయవాడ వన్ టౌన్ పిల్లి... వెల్లంపల్లి పెద్ద తోలుబొమ్మ. వైసీపీ ఆర్య వైశ్యులకు సముచిత స్థానం కల్పించిందని, గుండెల్లో పెట్టుకుందని ప్రగల్భాలు పలికారు. ఆ తోలుబొమ్మకు పవర్ లేదు. అది కేవలం తాడేపల్లి స్క్రిప్ట్ మాత్రమే వల్లె వేస్తుంది. వైసీపీ ప్రభుత్వం ఆర్యవైశ్యుల్ని నిట్టనిలువునా ముంచేసిందని వెల్లంపల్లికి తెలియకపోవడం సిగ్గుచేటు. తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు ఇచ్చిన గౌరవం మరే పార్టీ ఇవ్వలేదు. నవంబర్ 1న ఎప్పుడో ఏదో చిన్న పొరపాటు జరిగితే దాన్ని సరిచేస్తామని టీడీపీ అధినాయకత్వం ఇప్పటికే ప్రకటించింది. కానీ నవంబర్ 1న జగన్ రెడ్డి వైఎస్సార్ పేరుతో అవార్డులు ఇస్తున్నారు..నవంబర్ 1కి, వైఎస్సార్‌కి ఏం సంబంధమో సమాధానం చెప్పాలి. నవంబర్1న పొట్టి శ్రీరాముల్ని గుర్తుచేసుకొని, ఆయన పేరుతో కార్యక్రమాలు చేయాల్సి ఉంటే, జగన్ రెడ్డి తన తండ్రి భజన చేస్తున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా పనిచేసిన కొణిజేటి రోశయ్యను అవమానించి, జగన్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్ నిర్మించుకున్నారు. ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ, పెద్దాయన అయిన వ్యక్తి విగ్రహానికి, చిత్రపటానికి కనీసం దండ కూడా వేయని కుసంస్కారి జగన్ రెడ్డి. అధికారికంగా నిర్వహించాల్సిన ఆయన సంతాపసభను గానీ, ఇతర కార్యక్రమాల్ని గానీ జగన్ ఎందుకు నిర్వహించలేదో వెల్లంపల్లి సమాధానం చెప్పాలి. రాజశేఖర్ రెడ్డికి కుడిభుజంగా వ్యవహరించిన పెద్దాయనపై జగన్‌రెడ్డికి ఎందుకంత కోపం..అసూయ? వెల్లంపల్లికి వైశ్య కోటాలో మంత్రి పదవి ఇచ్చిన జగన్, ఆయన వల్ల తనకేం ఉపయోగం లేదని తెలిసే ఆ పదవి పీకేశారు. పదవి, పవర్ లేని వెల్లంపల్లి సిగ్గులేకుండా జగన్ రెడ్డి భజన చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఎన్ని పదవులు ఇచ్చిందో, ఆధారాలతో సహా నిరూపించడానికి నేను సిద్ధం. వైసీపీ నుంచి వెల్లంపల్లి వచ్చినా.. ఎవరొచ్చినా బహిరంగంగా నిరూ పిస్తాం. 2014-19 మధ్యలో టీడీపీ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఉన్నతస్థానాలు మొదలు కిందిస్థాయి పదవుల వరకు 6,276 కట్టబెట్టింది. టీడీపీ ఆర్యవైశ్యులకు ఒక రాజ్యసభ, ఎమ్మెల్సీ ఇచ్చింది. ఎవరెవరికి ఎలాంటి పదవులు ఇచ్చి, ఆర్యవైశ్యుల్ని ఎంతగా గౌరవించి, అభిమానించిందో వైసీపీ అజ్ఞానులకు వివరిస్తామని రాకేశ్ స్పష్టం చేశారు.

### వెలంపల్లి తిరిగే కారుపై వివాదం... విగ్రహాలపై వివాదం

గన్ కంటే జగన్ ముందొస్తాడు.. ఆడపిల్లకు అన్యాయం జరిగితే మేమున్నాం అన్నవాళ్లు ఆకివీడు గ్రామానికి చెందిన ఆర్యవైశ్య ఆడబిడ్డకు జరిగిన అన్యాయంపై ఏం సమాధానం చెబుతారు? సాయిలక్ష్మి కమల సంధ్య(24) ప్రేమించి పెళ్లిచేసుకుందని నడి రోడ్డుపై కత్తితో పొడిచి చంపేశారు. తమబిడ్డను కోల్పో యిన తల్లిదండ్రుల వేదన వెల్లంపల్లికి వినిపించలేదా? చంపింది కాక, నీ కూతుర్ని చంపేశానని నిందితుడే తల్లికి ఫోన్ చేసి చెబితే, వైసీపీ ప్రభుత్వం ఆ దుర్మార్గుడిని ఎందుకు శిక్షించలేదు? వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఎంతమంది ఆర్యవైశ్యుల్ని చంపారో వెల్లంపల్లికి తెలియదా? నంద్యాలలో మండీ అసోసియేషన్ అధ్యక్షుడిని దారుణంగా నడిరోడ్డుపై చంపేశారు. ఒంగోలులో వైసీపీ నేత సుబ్బారావు గుప్తాని రోడ్డుమీద, హోటల్లో చితకబాది, వీడియోలు తీసి ఆనందించారు. యర్ర గొండపాలెంలో మంత్రి ఆఫీసు వెనక వైసీపీ యువకుడిని కత్తితో పొడిచి చంపారు. తన భర్తను చంపిన వాళ్లను శిక్షించాలని ఆ ఆడబిడ్డ నేటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతోంది. ఆమె ముఖం ఎప్పుడైనా చూశావా పప్పెట్ పల్లీ..వెల్లంపల్లి. శ్రీకాకుళంలో నడిరోడ్డుపై వైసీపీ నేతను చంపేశారు. ఇవేవీ మీకు తెలియవా. లోకేశ్‌ను అనే స్థాయి ఉందా? విజయవాడకు లోకేశ్ ఏం చేశారంటారా. మీ ఇంటిముందున్న ఫ్లైఓవర్ కట్టింది టీడీపీ ప్రభుత్వమైతే, సిగ్గులేకుండా రిబ్బన్ కట్ చేసి, మేం చేశామని చంకలు గుద్దుకుంది మీరు కాదా? తనను గెలిపించిన విజయవాడ ప్రజలకు వెల్లంపల్లి చేసింది శూన్యం. ఆఖరికి దేవాలయ నిర్మాణాలు కూడా ఆపేయించారు. కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నిర్మించుకుంటుంటే, సదరు కమిటీ వారు తనను కలవలేదని నిర్మాణాన్ని ఆపేయించిన నీచత్వం వెల్లంపల్లిది. వారు లోకేశ్‌ను కలిశారని, వాళ్లను బెదిరించారు. మీరు తిరిగే కారుపై వివాదం... మీ పుట్టినతేదీపై వివాదం.. మీ బతుకే వివాదం. మీ బాగోతం ఎవరికి తెలియదని మాట్లాడుతున్నారు. నడిరోడ్డుపై ఆడబిడ్డను చంపితే బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయలేని మీరు.. మీ జగన్ రెడ్డి ఆర్యవైశ్యుల్ని ఉద్ధరిందారా? వైసీపీలోని ఆర్యవైశ్యులే మమ్మల్ని పట్టించుకోవడం లేదని బోరుమంటు న్నారు. అన్నా రాంబాబు ఆవేదన మీకు కనిపించలేదా? టీడీపీ నుంచి వైసీపీలోకి లాక్కున్న ఆర్యవైశ్య నేతల పరిస్థితేంటో చెప్పాలని రాకేశ్ డిమాండ్ చేశారు.

### రోశయ్య ఇచ్చిన జీవోని తాను ఇచ్చినట్టు వెల్లంపల్లి చెప్పుకుంటున్నారు

ఆర్యవైశ్యుల సత్రాలు, దేవాలయాలు కాపాడుకోవడానికి దేవాదాయశాఖ మంత్రిగా జీవో ఇచ్చానంటున్న వెల్లంపల్లికి, ఆ జీవో తొలుత ఇచ్చింది రోశయ్య అని తెలియదా? ఎప్పుడో రోశయ్య ఇచ్చిన జీవోకు కొనసాగింపుగా మీ ప్రభుత్వం ఇచ్చిన జీవోలో అన్నీ తప్పులే. వెల్లంపల్లి ఇచ్చిన జీవో అమల్లో ఉంటే, గుంటూరులోని ఆర్ అగ్రహారం లో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని ఎండోమెంట్ విభాగం ఎందుకు స్వాధీనం చేసుకుంది? తనకు ఇబ్బంది కలిగినప్పుడే వెల్లం పల్లికి ఆర్యవైశ్యులు గుర్తుకొస్తారు. విజయవాడ వన్ టౌన్ లో రోశయ్య విగ్రహం పెట్టి.. మొత్తం వివాదాలమయం చేసింది వెల్లంపల్లి కాదా? విజయవాడ ఫ్లైఓవర్ పై పొట్టి శ్రీరాములు విగ్రహం ఎందుకు పెట్టించలేకపోయారు? రోడ్డువెడల్పు పనులపేరుతో తొలగించిన గాంధీ కాంస్య విగ్రహం ఏమైందో చెప్పాలి. విజయవాడ దుర్గమ్మ తల్లి రథంపైన ఉండే మూడు సింహాలు మాయమైతే మంత్రిగా ఉండి ఎందుకు కనిపెట్టలేకపోయారు. ఎమ్మెల్యేగా ఉండి ఏంసాధించారు? ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని నువ్వు లోకేశ్‌ను అంటారా? ఒకే రోజు రెండుపార్టీల తరుపున బీఫామ్ లు అందుకున్న మీరెంత.. మీ మాటలెంత? వెల్లంపల్లికి నిజంగా ఆర్యవైశ్యులపై అభిమానముంటే జగన్ పాలనలో సర్వం కోల్పోయిన వారికి అండగా నిలవాలి. జగన్ రెడ్డి వేసిన వైశ్య కార్పొరేషన్‌కు ఎన్ని నిధులిచ్చి ఎందరు డైరెక్టర్లను నియమించారో చెప్పాలి. వెల్లంపల్లి పద్ధతి మార్చుకోకుంటే, ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారు. చేసే పనుల్ని బట్టి గౌరవం, మర్యాద ఉంటాయని వెల్లంపల్లి గుర్తుంచుకోవాలి. బెదిరిస్తేనో, భయపడితేనో ఎవరూ మీకు లొంగరని వైసీపీ నేతలు తెలుసుకోవాలి. ప్రజలకు ఇచ్చే పింఛన్లు ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ఇచ్చామని చెప్పుకోవడానికి సిగ్గుండాలి. ఆర్య వైశ్యుల ద్రోహి జగన్ రెడ్డి. చంద్రబాబుని నేరుగా కలిసి ఆర్యవైశ్యుల సమస్యలు చెప్పగల ధైర్యం నాకుంది.. రోశయ్య విగ్రహానికి దండవేసి, నమస్కరించమని జగన్ రెడ్డికి చెప్పే దమ్ము, ధైర్యం వెల్లంపల్లికి ఉందా అని రాకేశ్ సవాల్ విసిరారు.

# సీఎం ప్రసంగంలో అబద్ధాలు, దుష్ప్రచారం: అశోక్‌బాబు



- ఉద్యోగుల డిమాండ్లు.. సమస్యలు పరిష్కారించాలన్న చిత్తశుద్ధి కరువు
- ఏపీఎన్జీవో మహాసభల్లో ముఖ్యమంత్రి ప్రసంగం మొత్తం పరనింద, ఆత్మస్తుతి
- టీడీపీ హయాంలో ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు...ఇప్పటి చెల్లింపులపై శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా?
- జగన్ భజన తప్ప ఉద్యోగ సంఘం నేతలకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్టడంలేదు

అమరావతి (చైతన్యరథం): ఏపీఎన్జీవో 21వ మహాసభలకు హాజరైన జగన్ రెడ్డి తన ప్రభుత్వం ఉద్యోగులకు చేసింది చెప్పుకోకుండా, అధికారం చివరిదశకు చేరినా ఇంకా అబద్ధాలు, దుష్ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం సిగ్గుచేటని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు విమర్శించారు. తెలుగుదేశాన్ని విమర్శించడంపై పెట్టిన శ్రద్ధతో ఒక్క వంతైనా ముఖ్యమంత్రి ఉద్యోగుల సంక్షేమం, వారిసమస్యల పరిష్కారంపై పెడితే బాగుండేదన్నారు. మంగళగిరి లోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం అశోక్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని తెలిసినా, ఉద్యోగ సంఘం నేతలు వైసీపీ కార్యకర్తల కన్నా దారుణంగా ముఖ్యమంత్రి భజనలో మునిగితేలారని తప్పుబట్టారు. ఈ మహాసభలకు దాదాపు 20వేల మంది వచ్చారంటున్న ఉద్యోగసంఘం నేత బండి శ్రీనివాసరావుకి వచ్చిన వారి పేర్లు, హోదాలతో కూడిన జాబితా విడుదలచేసే ధైర్యం ఉందా అని నిలదీశారు. ఏపీఎన్జీవో మహాసభలకు వచ్చిన వారంతా ఎన్జీవోలని వారంతా స్వచ్ఛందంగా వచ్చారని, ఎన్జీవో సభ్యత్వం ఉన్నవారేనని చెప్పగల దమ్ము, ధైర్యం శ్రీనివాసరావుకి ఉన్నాయా. డీఏ పొందడం ఉద్యోగుల హక్కు, దాన్ని ఈ ముఖ్యమంత్రి కాకుంటే, వచ్చేవాళ్లు ఇస్తారు. అదేదో జగన్ రెడ్డే ఇస్తున్నట్టు ఉద్యోగ సంఘం నేతలు మాట్లాడటం వెర్రితనం కాదా? ప్రభుత్వానికి అమ్ముడుపోయిన వారి మాటలు ఎలా ఉంటాయో అర్థమవుతోంది. జీపీఎస్‌ను స్వాగతిస్తున్నామన్న శ్రీనివాసరావు వ్యాఖ్యలు ఆత్మహత్యతో సమానం. సీపీఎస్ రద్దుపై ప్రభుత్వంతో పోరాడటానికి భయపడే జీపీఎస్‌ను స్వాగతిస్తున్నారు. మహాసభల్లో ముఖ్యమంత్రి ప్రసంగం, ఉద్యోగసంఘం నేతల స్వామిభక్తి తప్ప, తమకు ఎలాంటి ఉపయోగం లేదని సభలకు వచ్చినవారే వాపోయారని అశోక్‌బాబు అన్నారు.

### జగన్ ప్రసంగం మొత్తం పరనింద..ఆత్మస్తుతి మయం

ఏపీఎన్జీవో మహాసభల్లో ఉద్యోగులకు తాను అందరికంటే ఘనంగా ఇచ్చానని, వారిని ఉద్ధరించానని జగన్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటు. రాష్ట్ర విభజనానంతరం ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ చంద్రబాబు ఉద్యోగులకు న్యాయంచేశారు. 43శాతం ఫిట్మెంట్ ఇచ్చి, ఎరియర్స్ ఇవ్వనంటే అప్పుడు సంఘనేతలుగా ఉన్న మేం లేచి వచ్చేశాం. జగన్ రెడ్డి 11వ పీఆర్సీ అమల్లో రివర్స్ పీఆర్సీ అమలుచేసి, ఎరియర్స్ లేకుండా, డీఏను పీఆర్సీలో కలిపి, రిటైర్మెంట్ తర్వాత ఇస్తానంటే తలాడించిన దౌర్భాగ్యపు నాయకత్వాన్ని ఇప్పుడు చూస్తున్నాం. ఈ ప్రభుత్వ విధానాలతో అత్యంత దారుణంగా నష్టపోయింది ఉపాధ్యాయులు. నాలుగున్నరేళ్ల పాలనలో జగన్ ఒక్క డీఎస్సీ ప్రకటించలేదు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినా, ఆ సంస్థ ఉద్యోగులు సంతోషంగా లేరు. పెనంపై నుంచి పొయ్యిలో పడ్డామని వారే వాపోతున్నారు. రెగ్యులరైజేషన్ కి, ప్రొవెన్షనలైజ్ కి తేడా తెలియని స్థితిలో ముఖ్యమంత్రి ఉన్నాడు. వైద్య విధానపరిషత్ పరిధిలోని ఉద్యోగుల జీతాలు కొత్తగా ఏమీ పెరగలేదు. వారికి జగన్ రెడ్డి గొప్పగా చేసిందేమీ లేదు. ఏపీఎన్జీవో మహాసభలు, ఉద్యోగుల సభలకు గతంలో వచ్చిన ముఖ్యమంత్రులు ఉద్యోగుల సమస్యలు, వారికి చేసిన.. చేయాల్సిన వాటిపైనే మాట్లాడేవారు. కానీ నేటి జగన్ రెడ్డి 55 నిమిషాల ఉపన్యాసమంతా పరనింద, ఆత్మస్తుతికే పరిమితమైందని అశోక్‌బాబు విమర్శించారు.

### నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు

ఉద్యోగుల సొమ్ము దిగమింగి, వారిని ఉద్ధరించినట్టు నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు చెప్పడం జగన్ రెడ్డికే చెల్లింది. జగన్ రెడ్డి ఉద్యోగుల డబ్బు రూ.840 కోట్లు దొంగిలించారని కేంద్రమంత్రే చెప్పారు. ఉద్యోగుల అనుమతి లేకుండా వారి సొమ్ము తీసుకున్న ముఖ్యమంత్రి వారిని ఉద్ధరించానని చెప్పడం పచ్చి మోసం కాదా? విశాఖపట్నంలో ప్రభుత్వ భూములు, కార్యాలయాలు తాకట్టు పెట్టి రూ.25వేల కోట్ల అప్పులు చేశారు. విద్యుత్ ఉద్యోగుల నిధులు రూ.12 వేలకోట్లను ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్‌కు మళ్లించారు. ఉద్యోగులతో చెప్పకుండా, సెబీ అనుమతి లేకుండానే జగన్ రెడ్డి ఈ పనిచేశారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం సొమ్ము కాజేశారు. రెక్కాడితే గానీ డొక్కాడని భవన నిర్మాణ కార్మికుల సొమ్ము రూ. 1200 కోట్లు స్వాహా చేశారు. ఈ విధంగా నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డి చేయని ఆర్థిక అరాచకం లేదు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి నిస్సిగ్గుగా, నిర్భయంగా అబద్ధాలు చెప్పడం జగన్ రెడ్డికే సాధ్యమైందని అశోక్‌బాబు దుయ్యబట్టారు.

### ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులందరికీ జీతాలు ఇచ్చినట్టు జగన్ రెడ్డి నిరూపించగలరా?

టీడీపీ ప్రభుత్వం ఉద్యోగులకు ఎంతో అండగా నిలిచింది. వారి కోరినవి... కోరనివి అన్నీ అమలు చేసింది. హైదరాబాద్ నుంచి రావడానికి ప్రత్యేకంగా రైలు సర్వీసులు అందుబాటులోకి తెచ్చింది. అమరావతిలో ఉండే ఉద్యోగులకు గృహ అలవెన్సులు ఇచ్చింది. జనాభా లెక్కతో సంబంధం లేకుండా 20శాతం హెచ్.ఆర్.ఏ ఇచ్చింది. అంగన్ వాడీ, ఆశావర్కర్లు, హోమ్ గార్డుల వంటి భిన్న సిబ్బందికి అడగకుండానే 40శాతం జీతాలు పెంచిన ఘనత చంద్రబాబుది. గత ప్రభుత్వంలో పెంచిన జీతాలు ఇస్తూ, తానే పెంచినట్టు జగన్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటు. తన హయాంలో ఉద్యోగులు అందిరకీ ఠంఛన్ గా ఒకటోతేదీన జీతాలు ఇచ్చామని జగన్ రెడ్డి చెప్పగలరా? అలా ఇచ్చినట్టు నిరూపించే ఆధారాలతో శ్వేతపత్రం విడుదలచేసే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రికి ఉన్నాయా? జీతాల చెల్లింపు 1వ తేదీన మొదలుపెట్టి... 10, 15వ తేదీ వరకు చెల్లిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని ముఖ్యమంత్రి, పచ్చి అబద్ధాలు చెబుతుంటే నోరెత్తలేని స్థితిలో ఉద్యోగసంఘం నేతలు ఉండటం నిజంగా ఉద్యోగుల పొరపాటే. కిందిస్థాయి సిబ్బంది ప్రశ్నించడం లేదన్న ధైర్యంతోనే ఉద్యోగ సంఘం నేతలు నిస్సిగ్గుగా జగన్ రెడ్డి భజనలో మునిగి తేలుతున్నారు. తీర్మానాలు, డిమాండ్లతో సాగాల్సిన ఏపీఎన్జీవో మహాసభలు రాజకీయ పార్టీల సభల్ని తలపించాయి. ఆరోగ్యశ్రీ కింద ఉద్యోగుల్ని చేర్చాక, వారి హెల్త్ కార్డులు పనిచేయడంలేదు. ఆసుపత్రులు తమకు బిల్లులు రావడంలేదని వైద్య సేవలు నిరాకరిస్తున్నాయి. ఈ సమస్యపై ముఖ్యమంత్రిని సంఘనేతలు ఎందుకు ప్రశ్నించలేక పోయారు? ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరిస్తానని చెప్పాల్సింది ముఖ్యమంత్రి అయితే, చీఫ్ సెక్రటరీకి చెప్పిందని తప్పించుకోవడం ఏమిటి? వారంలో రద్దు చేస్తానన్న సీపీఎస్ ఏమైందో, జీపీఎస్ ఎందుకు తెరపైకి తెస్తున్నారో జగన్ రెడ్డి ఎందుకు చెప్పలేదు? ఉద్యోగ నేతలు దానిపై ఎందుకు ముఖ్యమంత్రిని నిలదీయలేదు? కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విధివిధానాలు ఏమిటో ఎందుకు చెప్పలేదు? పీఆర్సీ దామాషా ప్రకారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు ఎందుకు పెరగలేదని అశోక్‌బాబు ప్రశ్నించారు.

### శ్వేతపత్రం విడుదల చేయగలరా?

టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి, ఉద్యోగులు, పెన్షనర్లకు చేసిన చెల్లింపులు రూ.4,300 కోట్లు అయితే, ఇప్పుడు అది రూ.5,400 కోట్లకు చేరింది. టీడీపీ ప్రభుత్వంలో ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు రూ.1100 కోట్లేనని, మా ప్రభుత్వంలో రూ.3,300 కోట్లకు చేరిందని చెప్పడం జగన్ రెడ్డి అజ్ఞానానికి నిదర్శనం. అయనకైె ఆయన తెలుసుకోడు.. ఎవరైనా చెప్పినా వినడు. జగన్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఏమీ పెంచలేదు. ఆయన చేస్తున్న అదనపు చెల్లింపులు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది జీతాలు మాత్రమే. జగన్ రెడ్డి ఏపీఎన్జీవో మహాసభల్లో చెప్పింది చూశాక ఎన్జీవో చరిత్రలో ఈ రోజు ఒక బ్లాక్ డే అని చెప్పక తప్పదు. ముఖ్యమంత్రి ఎన్ని అబద్ధాలు చెప్పినా, ఎంత దుష్ప్రచారం చేసినా ఉద్యోగులు టీడీపీని ఆదరిస్తున్నారు అనడానికి ఇటీవల మూడు ఎమ్మెల్సీల గెలుపే నిదర్శనం. ఫిబ్రవరి 2019లో ఉద్యోగుల జీతాల బిల్లు ఎంతో.. 2023 ఫిబ్రవరిలో ఎంత ఉందో తక్షణమే ముఖ్యమంత్రి శ్వేతపత్రం విడుదల చేయాలని అశోక్ బాబు డిమాండ్ చేశారు.



# మిత్రమా స్వాగతం!

**చంద్రయాన్-2 ఆర్బిటర్‌తో ల్యాండర్ విక్రమ్ అనుసంధానం**

**రేపు సాయత్రం 5.20 నుండి ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ ప్రత్యక్ష ప్రసారం**

**6.04 గంటలకు చంద్రుడిపై కాలుమోపనున్న ల్యాండర్ విక్రమ్**

బెంగళూరు: చంద్రయాన్-3 ల్యాండర్ 'విక్రమ్'... జాబిల్లిపై సాఫ్ట్ ల్యాండింగ్‌కు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ఇందుకు అనువైన ప్రదేశం కోసం ల్యాండర్ అన్వేషణ సాగిస్తోంది. ఈ క్రమంలోనే ఇస్రో శాస్త్రవేత్తలు సోమవారం ఒక కీలక ప్రక్రియ చేపట్టారు. 2019లో చంద్రయాన్-2 మిషన్‌లో భాగంగా పంపించిన ఆర్బిటర్.. ప్రస్తుతం చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఆర్బిటర్‌తో చంద్రయాన్-3కి చెందిన ల్యాండర్ మాడ్యుల్‌ను విజయవంతంగా అనుసంధానించారు. ఈ మేరకు ఇస్రో ఓ ట్వీట్ చేసింది. స్వాగతం... మిత్రమా! చంద్రయాన్-2 ఆర్బిటర్... చంద్రయాన్-3 ల్యాండర్ మాడ్యుల్‌ను అధికారికంగా స్వాగతించింది.. అని ఆ ట్వీట్‌లో పేర్కొంది. ఈ రెండింటి మధ్య పరస్పర సమాచార మార్పిడి వ్యవస్థ స్థాపితమైంది. ల్యాండర్ మాడ్యుల్‌ను చేరుకునేందుకు బెంగళూరులోని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్, కమాండ్ నెట్‌వర్కింగ్ కేంద్రానికి ఇప్పుడు మరిన్ని దారులు ఉన్నాయి అని ఇస్రో పేర్కొంది. మరోవైపు... సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ ప్రత్యక్ష ప్రసారం బుధవారం 5:20 గంటల నుంచి ప్రారంభమవుతుందని తెలిపింది. అదే రోజు సాయంత్రం 6.04 గంటలకు విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై కాలుమోపనున్నట్లు ఇస్రో ఇప్పటికే ప్రకటించింది. ఇదిలా ఉండగా... చంద్రయాన్-2 మిషన్‌ను భారత్... 2019 జులై 22న చేపట్టింది. ఇందులో భాగంగా ఆర్బిటర్, ల్యాండర్, రోవర్‌లతో కూడిన 'జీఎస్ఎల్వీ మార్క్-111 ఎం1' రాకెట్ చంద్రుడి కక్ష్యలోకి ఆగస్టు 20న ప్రవేశించింది. అయితే... చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్ ల్యాండింగ్ చివరి క్షణాల్లో విఫలమైంది. కానీ, ఎనిమిది సాంకేతిక పరికరాలతో కూడిన ఆర్బిటర్ మాత్రం చందమామ కక్ష్యలో విజయవంతంగా తిరుగుతోంది. దానిలో సరిపడా ఇంధనం ఉందని... మరో ఏడేళ్లు సేవలు అందించడానికి ఇది సరిపోతుందని ఇస్రో అప్పట్లోనే తెలిపింది. ఈ నేపథ్యంలో... చంద్రయాన్- 3లో భాగంగా ప్రత్యేకంగా ఆర్బిటర్‌ను పంపలేదు.

### భూమికి కనిపించని జాబిల్లి అవతలివైపు ఫొటోలు పంపించిన ల్యాండర్ విక్రమ్

జాబిల్లిపై చంద్రయాన్-3 మిషన్ సాఫ్ట్ ల్యాండింగ్ ఘట్టం కోసం యావత్ దేశం ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ కీలక ఘట్టానికి ఆగస్టు 23 (బుధవారం) సాయంత్రం 6.05 గంటలకు ఇస్రో ముహూర్తం కూడా నిర్ణయించింది. ఈ అద్భుత క్షణాలకు రెండు రోజుల ముందు ల్యాండర్ విక్రమ్ ఆసక్తి గొలిపే కొన్ని ఫొటోలను షేర్ చేసింది.

భూమి వైపు నుంచి చంద్రుడి ఉపరితలంపై గుర్తించలేని కొన్ని బిలాలను ఫొటోలు తీసి పంపించింది. ఈ ప్రాంతాలు చంద్రుడి అవతలి వైపు ఉంటాయి. ఇవి మనకు సాధారణంగా కనిపించవు. చంద్రుడు తన కక్ష్యలో ఒకసారి పూర్తిగా భ్రమించడానికి పట్టే సమయం, భూమి చుట్టూ తిరిగి రావటానికి పట్టే సమయం సమానంగా ఉంటుంది. దీనిని టైడల్ లాకింగ్ అంటారు. అందువల్ల మనకు చంద్రుడి ఒక పక్కే కనపడుతుంటుంది. చంద్రుడి దక్షిణ ధృవంపై సాఫ్ట్ ల్యాండింగ్‌కు అనువైన, సురక్షిత ప్రాంతాన్ని గుర్తించేందుకు విక్రమ్ ల్యాండర్‌కు అమర్చిన కెమెరా ఈ ఫొటోలను తీసింది. ఈ విషయాన్ని ట్విటర్ వేదికగా ఇస్రో పంచుకుంది. చంద్రుడి అవతలివైపు సుదూరంలో ల్యాండర్ హజార్డ్ డిటెన్షన్ అండ్ అవైడెన్స్ కెమెరా (ఎల్‌హెచ్‌డీఏసీ) తీసిన చిత్రాలు ఇవి. సేఫ్ ల్యాండింగ్ కోసం పెద్దపెద్ద బండరాళ్లు, లోతైన కందకాలు లేని ప్రాంతాన్ని గుర్తించడానికి ఈ కెమెరా ఉపయోగపడుతుంది. ఈ కెమెరాను ఎస్ఏసీ (స్పేస్ అప్లికేషన్ సెంటర్) వద్ద అభివృద్ధి చేసినట్లు ఇస్రో పేర్కొంది.



## రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం వాస్తవం

- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం) : సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు అన్నది ఎంత వాస్తవమో ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం అంతే వాస్తవమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్, వావిలేటిపాడులో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మహాశక్తి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్ మరియు క్లస్టర్ ఇంచార్జ్ సాబీర్ ఖాన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతా ప్రభాకర్ రెడ్డి, మావిళ్ల మధుసూదన్ రెడ్డి, తలపల జయవర్ధన్, కుంచాల విజయ్ భాస్కర్, మావిళ్ల రవి కుమార్ రెడ్డి, మడపర్తి శ్రీనివాసులు, మావిళ్ల గోపాల్ రెడ్డి, అన్నపురెడ్డి సురేష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం) : పేదవాడి అకలి తీర్చడమే ధ్యేయంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం కిర్లంపూడి మండల టీడీపీ సీనియర్ నాయకులు బూరుగుపూడి గ్రామానికి చెందిన కుంచే సీతారామయ్య (తాతాజీ) ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన భోజనాలను నెహ్రూ అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం పంపిణీ చేశారు. ఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని, దాన్ని నిజం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షులు మారి శెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, దాపర్తి సీతారామయ్య, పాఠం శెట్టి రవి, కర్ణాకుల పెద్దకాపు, పాఠం శెట్టి కొండరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో జరిగే బహిరంగసభను జయప్రదం చేయండి



పెడన (చైతన్యరథం): ఈ రోజు మధ్యాహ్నం మూడు గంటలకు గన్నవరంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఉండి శాసన సభ్యులు మంతెన రామరాజు, పెడన నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు సూచన చేశారు. ఈ కార్యమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# యువగళం ఆనాటి ఎన్టీఆర్ పర్యటనలను తలపిస్తోంది

- కరవు ఛాయలు అలుముకుంటున్నా సీఎం జగన్‌లో చలనం లేదు
- వైసీపీ ప్రభుత్వం వద్ద ప్రత్యామ్నాయ ప్రణాళిక అంటూ ఏమీలేదు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం) : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత లోకేశ్ యువగళం పాదయాత్ర జన ప్రభంజనం సృష్టిస్తూ.. అనాటి ఎన్టీఆర్ పర్యటనలను తలపిస్తోందని.. తరతరాలు గుర్తుండేలా యాత్ర సాగుతోందని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. యువగళం పాదయాత్రతో తెలుగు దేశం పార్టీకి 30-40 ఏళ్ల భవిష్యత్తుకు ఢోకా లేదనే నమ్మకం లోకేశ్ కల్పించారన్నారు. యువగళం పాదయాత్ర టీడీపీను అధికారానికి చేరువ చేసిందని.. ప్రజల్లో ఒక నమ్మకం, కదలిక, విశ్వాసం తీసుకొచ్చిందని.. లోకేశ్‌కు సమస్యలు చెప్పుకుంటే పరిష్కారమవుతాయనే నమ్మకం ప్రజల్లో కల్పించారని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ పసివాళ్ల దగ్గర నుంచి పండు ముదుసలి వరకూ ప్రతి ఒక్కరూ లోకేశ్‌ను అక్కున చేర్చుకుంటున్నారని.. విజయవాడలో వేకువజా మున 4గంటల వరకు వేచిచూసి యువనేతకు నీరాజనాలు పలికారని అన్నారు. గన్నవరంలో లోకేశ్ భారీ బహిరంగ సభ మరో ముందడుగు కాబోతుందని.. గన్నవరం సభ కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబుది పీ4 (పీపుల్, పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్) విధానం అయితే సీఎం జగన్‌ది మాత్రం డీ4(దోపిడీ, దౌర్జన్యం, దుర్మార్గం, దొంగతనం) విధానమని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. పెల్లుబుకుతున్న ప్రజాగ్రహాన్ని జీర్ణించుకోలేకే వైసీపీ భౌతికదాడులకు పాల్పడుతుందని.. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటాలలో టీడీపీ కార్యకర్త సర్వారెడ్డిపై దాడే అందుకు ఉదాహరణ అని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మంత్రి రజినికి అనుకూలంగా లేకపోతే దాడులు చేయిస్తున్నారని... చందవరం లో వారికి వ్యతిరేకంగా ఉన్నవారిపై దాడి చేయించడం అత్యంత హేయమని ప్రత్తిపాటి తెలిపారు. కరవు ఛాయలు అలుముకుంటు న్నాయని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నా సీఎం జగన్ మొద్దునిద్ర వీడటం లేదని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల దిశగా అత్యవసర(కంటింజెన్సీ) ప్రణాళికలను కూడా వైకాపా ప్రభుత్వం సిద్ధం చేయలేదని ప్రత్తిపాటి మండిపడ్డారు. ఖరీఫ్ సీజనులో విత్తిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కీలకమైన వ్యవసాయ శాఖపై సీఎం జగన్ ఒక్క సమీక్ష చేసిన పాపాన పోలేదని.. మన రాష్ట్రానికి వ్యవసాయ మంత్రి ఉన్నాడో లేడో కూడా తెలియడం లేదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పక్కరాష్ట్రం తెలంగాణలో సమీక్ష చేసి ప్రత్యామ్నాయ ఆలోచనలు చేస్తున్నారని.. మన రాష్ట్రంలో కనీసం ఆ ఆలోచన కూడా చేయడం లేదని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. వైకాపా ప్రభుత్వం వద్ద ప్రత్యామ్నాయ ప్రణాళిక అంటూ ఏమీలేదని ప్రత్తిపాటి ఆరోపించారు. సీఎం జగన్‌కు అప్పులు దొరికితే చాలని.. ఎవరు రూ.వెయ్యి కోట్ల అప్పు ఇస్తారా? అని ఎదురుచూడటమే తప్ప రైతుల బాగోగుల గురించి పట్టించుకోవడం లేదని ప్రత్తిపాటి విమర్శించారు.

# గన్నవరం బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి



- తూర్పులో యువగళం విజయంతం చేసినందుకు రాష్ట్ర పార్టీ తరుపున కృతజ్ఞతలు
- నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్

విజయవాడ తూర్పు (చైతన్యరథం) : రాష్ట్ర పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నారా లోకేష్ గన్నవరం బహిరంగ సభకు పార్టీ నాయకులు తూర్పు నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి విజయవంతం చేయాలని నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం అశోక్ నగర్లోని తూర్పు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్ మాట్లాడుతూ గన్నవరంలో ఈ నెల 22వ తేదీ మంగళవారం నాడు లక్ష మందితో నారా లోకేష్ బహిరంగ సభ జరుతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులంతా జన సమీకరణ చేసి విజయంతం చేయాలని కోరారు. ఈ సభ ద్వారా వైకాపా వారికి ఒక హెచ్చరిక జారీ చేయాలని, గన్నవరంలో పార్టీ శ్రేణులపై, పార్టీ కార్యాలయంపై వైకాపా వారి దాడులకు సభ విజయవంతం చేసి ఒక సమాధానం ఇవ్వాలన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఊహించని విధంగా నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారని, యువగళం పాదయాత్రలో ప్రజలు ఇంత పెద్దత్తున పాల్గొనేందుకు కృషి చేసిన పార్టీ శ్రేణులకు రాష్ట్ర పార్టీ నుంచి కృతజ్ఞతలు తెలియజేయాలని చెప్పారన్నారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ మాట్లాడుతూ.. తూర్పులో యువగళం పాదయాత్ర వైకాపా వారికి ఒక హెచ్చరికగా మారిందని, వైకాపా ప్రభుత్వ విధానాలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రజలే స్వయంగా తెలిపేందుకు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ తో కలిసి అడుగులువేశారన్నారు. తూర్పులో జరిగిన 3 కి.మీ పాదయాత్ర 6 గంటలకు పైగా సాగిందంటేనే ప్రజాప్రవాహం ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. యువగళం పాద యాత్ర ఎన్టీఆర్ సర్కిల్లో ఒక ఊపు ఊపిందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు, గోగుల రమేష్, అబ్దుల్ కరీం, చలసాని రమణ, మాదల చిన్నతల్లి, కామినేని రవికుమార్, పఠాన్ హయాత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

- నారా లోకేష్ చేతులు మీదుగా అందజేత

పెనమలూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర పెనమలూరు నియోజకవర్గం లోకి అడుగుపెట్టిన సందర్భంగా టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర ఆధ్వర్యంలో నిరుపేద మహిళల ఉపాధి నిమిత్తం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర సాగుతున్న వేళ పేద మహిళల ఉపాధి నిమిత్తం కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ పేదల పక్షపాతి అని, ప్రతీ పేదవాడికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, నారా లోకేష్ ఎన్టీఆర్ ట్రస్ట్ తరుపున సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కబ్జాకు గురవుతున్న నాగలాపురం చెరువును పరిశీలించిన బిటీ నాయుడు, ఆకేపోగు ప్రభాకర్



కొడుమూరు (చైతన్యరథం): నియోజక వర్గంలోని కబ్జాకు గురి అవుతున్న చెరువు పరిశీలించుటకు కర్నూల్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు బిటీ.నాయుడుతో కలిసి కొడుమూరు టీడీపీ ఇంఛార్జి ఆకేపోగు ప్రభాకర్ వెళ్ళటం జరిగింది. వారు మీడియాతో మాట్లాడుతూ.. గత 300 ఏళ్లుగా ఉన్న నాగలాపురం చెరువును ఎమ్మెల్యే, అయన అనుచరులు ముడుపుల కోసం గ్రీన్కో కంపెనీకి కట్టబెట్టి చెరువును చదును చేసి కబ్జా చెయ్యడం దుర్మార్గం దీని వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందన్నారు. తహశీల్దార్‌కి కాల్ చేసి మాట్లాడితే మాకు ఏమి తెలీదు స్పందనలో ఉన్నాం సాయంత్రం వచ్చి చూస్తామన్నారు.

రాని పక్షంలో పెద్ద ఎత్తున చెరువు కబ్జా గురి కాకుండా స్తంభింప చేస్తాం అని హైకోర్టు కూడా వెళ్లి న్యాయపరంగ నిలుపుదల చేయిస్తామని గ్రామ ప్రజల తరుపున టీడీపీ పార్టీ పోరాడుతూ ఉందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి దండు సుందర్ రాజు, బీసీ సెల్ నాగేష్, ఐ టీ డి పి ఉపాధ్యక్షుడు మాదన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రకంపనలు సృష్టిస్తున్న యువగళం పాదయాత్ర

- లోకేష్ వెంట నడిచిన మాజీ మంత్రి నెట్టెం రఘురామ్



విజయవాడ (చైతన్యరథం) : యువ కెరటం.. యువోత్సాహం.. ఊళ్లకు ఊళ్లు కదిలివచ్చిన జన ప్రవాహం. తిరునాళ్లను మించిన జన సందోహం. కిక్కిరిసిన రహదారుల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతోందని మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. 189వరోజు యువగళం పాదయాత్రకు రఘురామ్ తన సంఘీభావాన్నితెలియజేసి లోకేష్‌తో కలిసి నడిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పాదయాత్ర విజయవాడ నగరంలోకి ప్రవేశించిన మొదలు అన్ని వర్గాల ప్రజలు లోకేష్ వెంట నడిచేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని, పెనమలూరు లో గత ఆదివారం మొదలైన యాత్ర సోమవారం తెల్లవారు జాము 3.30 గంటలకు వరకు నిర్విరామంగా కొనసాగడం ప్రజల్లో వస్తున్న మార్పుకు సంకేతమన్నారు. ప్రజలు స్వచ్ఛందం గా ముందుకు వచ్చి లోకేష్ కు సంఘీభావం తెలియజేస్తున్నారని, నియోజక వర్గంలో ప్రధాన సామాజిక వర్గాలైన దళిత, చేనేత వర్గాలు లోకేష్ వెంట నడిచాయన్నారు. పాదయాత్ర గన్నవరం నియోజకవర్గంలోకి అడుగు పెట్టీపెట్టకముందే వైసీపీ ముఖ్య నాయకుల చేరికలతో లోకేష్ ప్రకంపనలు సృష్టించారని రఘురామ్ వ్యాఖ్యానించారు. 2024లో జరిగే ఎన్నికల్లో టీడీపీ అత్యధిక స్థానాల్లో గెలవడం ఖాయమని, ప్రజలు వైసీపీకి చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని రఘురామ్ పేర్కొన్నారు.

## జనజాతరను తలపిస్తున్న యువగళం

- సంఘీభావం తెలిపిన టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



పెనమలూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర జన జాతరను తలపిస్తుందని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వ్యాఖ్యానించారు. 189వ రోజు లోకేష్ యువగళం పాదయాత్ర కు సంఘీభావం తెలిపిన ఆమె గజమాలతో లోకేష్ ను సత్కరించారు. అనంతరం యువనేతతో కలిసి అనురాధ నచిచారు. లోకేష్‌కు సంఘీభావంగా రోడ్లపైకి భారీగా వచ్చిన మహిళలు, యువత తమ సమస్యలను లోకేష్‌కు విన్నించుకుంటున్నారని, ఎంతో ఓర్పుతో ప్రజా సమస్యలను వింటూ ముందుకు సాగుతున్నారని అన్నారు. యువగళం పాదయాత్ర చరిత్ర సృష్టించబోతుందని, జగన్ రెడ్డి దోపిడీ పాలనను చూసి ప్రజలు విసిగిపోయారని 2024 టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తా

- ముదివర్తి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిదే
- ప్రతీ అడుగు ప్రజలకోసం కార్యక్రమం ప్రజా సమస్యల మీద పోరాటం కోసమే
- పోలంరెడ్డి దినేష్ రెడ్డి



విడవలూరు (చైతన్యరథం) : ముదివర్తి గ్రామంలో జరిగిన ప్రతీఅడుగు ప్రజలకోసం కార్యక్రమంలో పాల్గొన్న కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ముదివర్తి గ్రామంతో మాతండ్రి మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి 20 ఏళ్ల సంబంధం ఉందని ఇక్కడ జరిగిన అభివృద్ధి లో పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిది ప్రధాన పాత్ర అని తెలిపారు. మీబిడ్డగా ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఎలా చేయాలో చేసి చూపిస్తా అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జయకేతనం తప్పదు అని కోవూరులో గెలిచి చూపిస్తామని మళ్ళీ ధంపూరు గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### 10లక్షలు కాదు చనిపోయిన కుటుంబానికి

# కోటి రూపాయలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలి

- క్షతగాత్రులకు 5లక్షలు తక్షణమే ఇవ్వాలి
- జిల్లా ఆసుపత్రిలో పరామర్శ,ప్రభుత్వ తప్పిదమే బస్సు ప్రమాదం
- మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్



అరకు (చైతన్యరథం) : బస్సు ప్రమాదంలో మరణించిన వారికి 10లక్షలు కాదు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలని ప్రభుత్వం తప్పిదం వల్లే బస్సు ప్రమాదం జరిగిందని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఒకొక్కరి దగ్గర వెళ్ళి పరామర్శించి వారి పరిస్థితులను మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ స్వయానా అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లను సూచించారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతం బస్సు ప్రమాదం జరిగితే వైసీపీ ప్రభుత్వం 10లక్షలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించడం చాలా దారుణమని మైదాన ప్రాంతంలో విశాఖ పట్నంలో ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదంలో బాధితులకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించిన వైసీపీ ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో బస్సు ప్రమాదంలో మరణించిన వారికి 10లక్షలు ప్రకటించడం దుర్మార్గమని ప్రభుత్వానికి గిరిజనులంటే అంత చిన్నచూపా అని ప్రశ్నించారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని కనీసం రోడ్డుకి ఇరువైపులా జంగిల్ క్లియర్ కూడా చేయలేని దుస్థితి ఏర్పడిందని ప్రమాదంలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 25లక్షలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలని గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మాజీ మంత్రి వెంట అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు,టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి,అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కర్రా అచ్చిబాబు, టీడీపీ యువ నాయకులు త్రినాథ్,ఉబ్బేటి విద్యాసాగర్,మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు లేవు... ఉపాధి లేదు

- వెనుకబడ్డ కందుకూరు ప్రజల కోసం మీరేం చేశారు ?
- ఎమ్మెల్యే మహిధర్ రెడ్డిని సూటిగా ప్రశ్నించిన ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు (చైతన్యరథం) : అన్ని రకాలుగా వెనుకబడ్డ కందుకూరు నియోజకవర్గ ప్రజల బాగుకోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఏం చేశారో చెప్పాలని స్థానిక వైసీపీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని, కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూటిగా ప్రశ్నించారు. 30 ఇయర్స్ ఇండస్ట్రీగా చెప్పుకునే ఎమ్మెల్యే, ఈ ప్రాంతానికి ఒక పరిశ్రమ గాని, మరేదైనా ఉపాధి అవకాశాలు గానీ తీసుకురాలేకపోయారని ఘాటుగా విమర్శించారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా, కందుకూరు లోని పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అధిక సంఖ్యలో మహిళలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజర య్యారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలదొక్కుకునేలా, తమ కుటుంబాలకు ఆసరాగా నిలిచేలా ఏదైనా చెయ్యాలనే ఉద్దేశంతో ఈ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మొదటగా 50 మంది సోదరీమణులకు శిక్షణ మొదలుపెట్టామని, రెండు నెలల శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు కూడా ఇస్తామన్నారు. ఇకనుంచి ఈ శిక్షణా కేంద్రం నిరంతరంగా కొనసాగుతుందని, నియోజకవర్గంలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగేశ్వరరావు కోరారు. క్షణ అనంతరం, మహిళలకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు. నారా లోకేష్ అధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గం లో ఇలాంటి కేంద్రం నడుస్తోందని, జూట్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా అక్కడి మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించారని వివరించారు. అదే స్ఫూర్తితో, కందుకూరు నియోజకవర్గంలో కూడా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఇక్కడ శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి కల్పిస్తామని స్పష్టం చేశారు.

## వైసీపీ నాయకుల

# గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

- టీడీపీ ఇన్చార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం) : నారా లోకేష్ పాదయాత్ర చూసి వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని టీడీపీ ఇన్చార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. పట్టణంలో శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నివాసంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ,నియోజకవర్గ పరిశీలకులు దొంతు చిన్న, ముఖ్య నేతలతో కలిసి తాతయ్య పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ.. లోకేష్ పాదయాత్ర ఏ ప్రాంతానికి వెళ్లిన ఆ ప్రాంత ప్రజలు తండోప తండాలుగా తరలివచ్చి బ్రహ్మరథం పడుతున్నా రన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి 'మీ భవిష్యత్‌కి మా గ్యారెంటీ' అని భరోసా కల్పిస్తూ లోకేష్ పాదయాత్ర ముందుకు కొనసాగిస్తున్నా రన్నారు. వైసీపీ వారి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ లోకేష్ పాదయాత్ర కొనసాగిస్తున్నారన్నారు. కార్మికులు, రైతులు, ఉద్యోగస్తులు, యువత అందరూ అన్ని వర్గాల ప్రజలు ఈ వైసిపి ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారన్నారు. రాబోయే రోజులలో టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఉంటారన్నారు. నేడు గన్నవరంలో జరిగే భారీ బహిరంగ సభకు జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో - కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గింజుపల్లి రమేష్, మాజీ నీటి సంఘం అధ్యక్షులు యానాల గోపీచంద్, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కానూరి కిషోర్, జగ్గయ్యపేట పట్టణ మాజీ తెలుగు యువత అధ్యక్షులు సూర్యదేవర రాంప్రసాద్, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి కర్రి చిన్న, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ మదార్, నియోజకవర్గ బీసీ సెల్ అధికార ప్రతినిధి మెడక కోటేశ్వరరావు, కాశినీడి బుజ్జిబాబు, కొమ్మినేని అర్జున, రామిరెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

- దేవినేని ఉమామహేశ్వరరావు. శావల దేవదత్



తిరువూరు (చైతన్యరథం) : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి శావల దేవదత్ అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ.. నేడు గన్నవరంలో జరిగే యువగళం సారథి, యువనాయకులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం భారీ భహిరంగ సభకు తిరువూరు నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి వచ్చి సభను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేష్ బాబు పంపించిన పెళ్లి బట్టలను వధూవరులకు అందించిన కోరాడ రాజబాబు



భీమిలి (చైతన్యరథం) : నియోజకవర్గం పరిధి జీవీఎంసీ ఐదో వార్డ్ కొమ్మది మధురవాడ వాస్తవ్యులు విశాఖ పార్లమెంట్ సెక్రటరీ సోడిపిల్లి నారాయణరావు కుమార్తె చి.ల.సౌ శైలజ వివాహ శుభకార్యానికి యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకి వివాహ శుభ పత్రికను అందజేసి ఆహ్వానం పలికిన మేరకు వారు పెళ్లి వస్త్రాలను కానుకగా వధూవరులకు పంపి భీమిలి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు చేతుల మీదుగా వారికి వివాహ వేదికపై వధూవరుల తల్లిదండ్రులు బంధు మిత్రుల సమక్షంలో అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు విశాఖ పార్లమెంట్ సాధికార సమితి నాయి బ్రాహ్మణ అధ్యక్షులు దేవగుప్త రమేష్ ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సింగిపిల్లి అమ్మోరు, తదితర నియోజకవర్గ నాయకులు పాల్గొనడం జరిగింది.

## తప్పులు మీద తప్పులు చేమొద్దండి

- ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు జేసీ ప్రభాకర్‌రెడ్డి వినతి



తాడిపత్రి (చైతన్యరథం): ఐఏఎస్ అండ్ ఐపీఎస్‌కు సెల్యూట్ చేస్తున్నాను.. తప్పులు మీద తప్పులు చేస్తున్నారు. దయచేసి చేయొద్దండి అంటూ జేసీ ప్రభాకర్‌రెడ్డి మరోసారి విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం విషయంలో గత వారం రోజులుగా టెన్షన్ వాతావరం నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మరోసారి మీడియాతో మాట్లాడుతూ... ప్రహరీగోడకు సంబంధించి అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రం ఇచ్చినా కనీస స్పందన లేదన్నారు. మున్సిపల్ ఉద్యోగుల కోసం 1983లో లే అవుట్‌లోనే 50 అడుగుల రోడ్డు ఉందని తెలిపారు. తాడిపత్రి మున్సిపల్ ప్లానింగ్‌కు సంబంధించి సర్వే చేసి గోడ నిర్మాణం చేయాలని కోరుతున్నానన్నారు. పనులు ఆపాలని ఎక్కడా అనడం లేదని చెప్పారు. తాడిపత్రి మున్సిపాలిటీకి సంబంధించి మాస్టర్ ప్లాన్ ఉందని.. దాని మేరకు మాత్రమే నిర్మాణం చేపట్టాలని జేసీ అన్నారు. 2022లో 60 అడుగులతో రోడ్డు అప్రూవల్ అయినట్లు గుర్తుచేశారు. మాస్టర్ ప్లాన్‌ను పట్టించుకోకుండా పనిగట్టుకుని ప్రహరీగోడను నిర్మాణం చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్‌అండ్‌బీ అధికారులకు అర్జీలు పెట్టుకున్నానని తెలిపారు. ఎమ్మెల్యే అన్నీ సగం సగం పనులు చేసి ఊరును పాడు చేస్తున్నారని మండిపడ్డారు. పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తు పెట్టుకుని గోడ కడుతున్నారని మండిపడ్డారు. ప్రజావేదికను కూల్చడానికి 10 నిమిషాలు పట్టలేదని.. అదే విధంగా ప్రహరీ గోడ ఎన్ని రోజులు కడితే అన్ని నిమిషాలలో కూల్చొచ్చని అన్నారు.

## ప్రజాప్రతినిధులు వస్తారంటే గాని గ్రామంలో పారిశుధ్యం వుండదు

- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్య రథం) : నియోజకవర్గ గ్రామాలలో పారిశుధ్య పనులు పడకేసాయని నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం రావులపాడు గ్రామంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి మహాశక్తి పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడగడపకు కార్యక్రమం వుండటం వల్ల గ్రామంలో హడావిడిగా పారిశుధ్య పనులు చేపట్టారని, ప్రతిరోజూ పారిశుధ్య పనులు చేపట్టటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కేంద్రం పంచాయితీలకు ఇచ్చిన నిధులు దారి మళ్ళించడం, పారిశుధ్య కార్మికుల జీతాలు అమలులో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే గ్రామాల పరిస్థితి ఈ స్థితికి వచ్చిందని అన్నారు. రావులపాడు గ్రామంలో కబ్జాల దందా పాత్ర ఎవరిదో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని గుర్తుచేశారు.

రావులపాడులో రెండు ఇసుక కొండలు వైసీపీ ప్రభుత్వం అవినీతికి నిదర్శనం అని తెలిపారు. నియోజకవర్గంలో ఇసుక కొండలు వేసి అవినీతి అనకొండలుగా వైసీపీ వారు తయారయ్యారని దుయ్యబట్టారు. ఈ అవినీతి సరిపోక ప్రజలను అన్ని రకాలుగా పన్నులు, ధరల భారంతో దోచుకుంటున్నారని సత్యానందరావు ఆరోపించారు. జగన్ నాలుగేళ్ల పాలనలో ఆర్థికంగా నలిగిపోయిన ప్రజలను ఆదుకోవడానికే తెలుగుదేశం పార్టీ మహాశక్తి పథకాలను తీసుకొచ్చిందని తెలిపారు.

# ధర్మవరంలో 13వేల దొంగ ఓట్లను తొలగించండి

- తాడిమర్రి మండలంలో క్రషర్ మిషన్ ఏర్పాటును నిలిపివేయండి
- శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి



ధర్మవరం (చైతన్యరథం) : ధర్మవరం నియోజకవర్గంలో సుమారు 13వేల దొంగ ఓట్లను ఓటర్ జాబితాలో చేరుస్తున్నారని.. దీనికి అడ్డుకట్ట వేయాలని టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని పలు అంశాలపై శ్రీరామ్ సోమవారం శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును కలిశారు. 2023వ సంవత్సరం, జనవరి 5వ తేదీన వెల్లండించిన ఓటరు జాబితా ప్రకారం.. నియోజకవర్గంలోని 287పోలింగ్ బూత్‌లలో ఓటరు జాబితాను టీడీపీ బీఎల్‌ఏలు పరిశీలించారని.. ఇందులో డబుల్ ఓట్లను, మరణించిన వారి ఓట్లను, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను చేర్చినట్టు గుర్తించారన్నారు. ఈ వివరాలను శ్రీరామ్ కలెక్టర్ కు అందజేశారు. అధికారుల ద్వారా పరిశీలించి, ఓటర్ జాబితాలో ఉన్న డబుల్ ఓట్లను, మరణించిన వారి ఓట్లను, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఇది అధికారపార్టీ నాయకులు దొంగ ఓట్లుగా మలుచుకుంటారన్నారు. తాడిమర్రి మండలం పిన్నదరి గ్రామ పంచాయతీ పరిధిలో కంకర క్వారీ, క్రషర్ మిషన్ అనుమతులు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలకు ఎటువంటి సమాచారం లేకుండా, ప్రజల అభిప్రాయాన్ని సేకరించకుండా సుమారు 3 హెక్టార్ల విస్తీర్ణంలో అధికార పార్టీ నాయకుల ఆదేశం మేరకు రెవెన్యూ అధికారులు కంకర క్వారీ మరియు కంకర క్రషర్ మిషన్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు మంజూరు చేసినట్లు వివరించారు. ఇక్కడ క్వారీ మరియు క్రషర్ మిషన్ ఏర్పాటు చేస్తే క్వారీలో బ్లాస్టింగ్ చేసినపుడు పంటపొలాల్లో పనిచేస్తున్న కూలీలు ప్రమాదానికి గురవడంతో పాటు, రైతుల పంట పొలాల్లోని డ్రిప్, స్ప్రింక్లర్లు, వ్యవసాయ మోటర్లు కూడా నాశనం అవుతాయన్నారు. రైతులు దీనిని వ్యతిరేకిస్తున్నారని శ్రీరామ్ వివరించారు. పురాతమైన అక్కమ్మగార్ల గుడి ఈ కొండలో ఉందని... ఇక్కడ పది గ్రామాల ప్రజలు నిత్యం పూజలు మరియు తరచు జాతర్లు జరుగుతూ ఉంటాయి క్వారీ వలన గుడి ధ్వంసం అవుతుందనే భయంతో ప్రజలు ఉన్నారని అన్నారు.

**జిల్లేడు బండ ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయండి**

మరోవైపు ముదిగుబ్బ మండల పరిధిలోని గుడ్డంపల్లి తాండా సమీపంలో నిర్మిస్తున్న జిల్లేడు బండ రిజర్వాయర్ వలన సుమారు 2500 ఎకరాల భూములు ముంపునకు గురి అవుతున్నాయని.. సంబంధిత రైతులకు సరైన పరిహారం ఇవ్వలేదని శ్రీరామ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణకు సంబంధించిన విధివిధానాలను అనుసరించకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా, రైతులకు ఒక ఎకరాకు ఎంత నష్ట పరిహారం చెల్లిస్తారు అని తెలియచేయకుండా ప్రధాన ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నారన్నారు. గ్రామ సభలు నిర్వహించి, సేకరించిన ప్రతి ఎకరాకు నష్టపరిహారం నిర్ణయించి రైతులకు చెల్లించాలన్నారు.

**తాడిమర్రిలో ఇళ్లు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వండి**

తాడిమర్రి మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారి విస్తరణ పేరుతో 86 మంది ఇళ్లు కూల్చివేశారని.. వారు రోడ్డున పడేలా చేశారన్నారు. వీరికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం అందజేయలేదని.. కలెక్టర్ కు వివరించారు. నివాస గృహాలు కోల్పోతున్న బాధితులకు పరిహారం మంజూరు చేయించడంతో పాటు వారికి వేరే ప్రాంతంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేయించాలని శ్రీరామ్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు శ్రీరామ్ తెలిపారు.

సంక్షేమ పథకాలను అర్హులకు అందకుండా

# కోతలు పెట్టి మోసం చేస్తున్న జగన్ రెడ్డి

- మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు



అమరావతి (చైతన్యరథం) : సంక్షేమ పథకాలను అర్హులకు అందకుండా కోతలు పెట్టి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను గత నాలుగేళ్ల కాలంగా జగన్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి మహిళా చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని సోమవారం స్థానిక 6వ డివిజన్ నందు మహిళలతో కలసి వనమాడి కొండబాబు ఇంటింటికీ తిరుగుతూ మహాశక్తి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో అమ్మఒడి పథకానికి లబ్దిదారులు 83 లక్షల మంది పైగా ఉంటే జగన్‌రెడ్డి 42 లక్షల 61 వేల మందికి అందించి తల్లులు మోసం చేస్తున్నారని, ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికీ రూ.15 వేలు చొప్పున అమ్మఒడి ఇస్తానని ఎన్నికలకు ముందు చెప్పి నెగ్గిన తరువాత మాటమార్చి మడంతిప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఇద్దరు బిడ్డలు ఉంటే ఒక్కరికే అమ్మబడి పథకం అందించడం జరుగుతుందని, 300 యూనిట్ల కరెంట్ వాడారని, 75 శాతం హాజరు లేదని ఇంట్లో వారికి కారు జీవనోపాధిగా ఉండే టాక్సీ ఉందని ఇలా సవాలక్ష కొర్రీలతో కోతలు పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని, పాఠశాలల నిర్వహణ పేరుతో పథకానికీ కోతలు పెట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందని, విద్యారంగంపై జగన్ మాటలు కోటలు దాటుతున్నా, విద్యా ప్రమాణాలు మాత్రం గడప దాటడం లేదని, ఆంధ్రప్రదేశ్లో కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యా ప్రమాణాలు మెరుగుపరిచిన ఘనత తెలుగుదేశంపార్టీకే దక్కుతుందని, రాబోయే కాలంలో చంద్రబాబు నాయకత్వంలో నూతన విద్యతో విద్యార్థుల ఉన్నత శిఖరాలు చేరేలా చేసి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా యువకులను భవిష్యత్తుకు బంగారుబాటలు వేసి తద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచడం జరుగుతుందని తెలియజేశారు.

## నెల్లిమర్లలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం



నెల్లిమర్ల (చైతన్యరథం) : నెల్లిమర్ల నగర పంచాయతీలో 12,13 మరియు 14 వార్డులలో నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ కర్రోతు బంగార్రాజు ముఖ్యఅతిథిగా పార్లమెంట్ మహిళ అధ్యక్షులు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగార్రాజు, వనజాక్షి ఇంటిటికి తిరిగి మాట్లాడుతూ... చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి అయితే 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డనిధి కింద నెలకు రూ.1500 నేరుగా మీ ఇంటికే చేరుతాయని అన్నారు. ముఖ్యమంత్రి అయితే తల్లికి వందనం పేరుతొ ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకు సంవత్సరానికి రూ.15 వేలు నేరుగా ఆ తల్లికే చేరుతాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే దీపం పేరుతొ ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తారు. చంద్రబాబు అయితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నా... రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా చంద్రబాబుకి మీ అందరి ఆశీస్సులు కావాలన్నారు.

## దేశంలోని అత్యంత వృద్ధ ఏనుగు మృతి

- అనారోగ్యంతో మరణించిన బిజులీ ప్రసాద్
- దాని వయస్సు 89 సంవత్సరాలు
- అత్యధిక కాలం జీవించిన ఏనుగుగా రికార్డు



అస్సాం : భారతదేశంలోనే అతి పెద్ద మగ ఏనుగు బిజులీ ప్రసాద్ మృతి చెందింది. ఈ ఏనుగు వయసు 89 ఏళ్లు. అస్సాంలోని తేయాకు తోటల్లో ఈ ఏనుగు రాజులా జీవించింది. ఈ ఆసియాటిక్ ఏనుగు దాని సుదీర్ఘ జీవితకాలం కారణంగా ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. అస్సాంలోని బెహాలి టీ ఎస్టేట్‌లో ఈ ఏనుగు తుది శ్వాస విడిచింది. ది విలియమ్సన్ మాగోర్ గ్రూప్‌కు చెందిన తేయాకు తోటలో సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఏనుగు తుది శ్వాస విడిచింది. ఏనుగు చనిపోవడానికి వయసు సంబంధిత అనారోగ్య సమస్యలే కారణమని నిపుణులు తెలిపారు. ఇంగ్లండ్‌కు చెందిన ఆలివర్ సాహిబ్ ఈ ఏనుగుకు మొదటి మాస్టర్. ఈ ఏనుగుకు బిజులీ ప్రసాద్ అని పేరు పెట్టాడు.

ఈ ఏనుగును చూసేందుకు జంతు ప్రేమికులు ఎగబడ్డారు. తేయాకు తోటల కార్మికులు, స్థానిక ప్రజలు ఏనుగుకు ఆహారం ఇవ్వడంతో పాటు దాని ఆరోగ్య సంరక్షణ కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఇప్పుడు సలాగ్ మరణంతో అందరూ బాధపడ్డారు. ఈ ఏనుగు పిల్లగా ఉన్నప్పుడు బెర్గాంగ్ టీ ఎస్టేట్‌లో ఉండేది. అక్కడి నుంచి ఏనుగు పిల్లను విలియమ్సన్ మగర్ గ్రూప్ టీ ఎస్టేట్‌కు తీసుకొచ్చారు. బెర్గాంగ్ టీ ఎస్టేట్ విక్రయించబడినందున, ఏనుగుకు మరొక టీ ఎస్టేట్‌లో వసతి కల్పించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ ఏనుగు మన ప్రతిష్టకు ప్రతీక అని తేయాకు తోటల అధికారులు చెబుతున్నారు.

ప్రఖ్యాత ఏనుగు శస్త్రవైద్యుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ డా. బిజులీ ప్రసాద్ సలాగ్ మృతి పట్ల కుశాల్ కొన్వర్ శర్మ సంతాపం వ్యక్తం చేశారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ.. మనకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారతదేశంలో పెంపుడు జంతువుగా అత్యధిక కాలం జీవించిన ఏనుగు రికార్డు బిజులీ ప్రసాద్ పేరిట ఉందన్నారు. ఆసియా ఏనుగులు సాధారణంగా అడవిలో 62 నుండి 65 సంవత్సరాల వరకు జీవిస్తాయి. ఇదే ఏనుగులను జంతుప్రదర్శనశాలల్లో లేదా ప్రైవేట్‌గా పెంపుడు జంతువులుగా ఉంచినట్లయితే 80 సంవత్సరాల వరకు జీవించగలవు. అయితే ఏనుగుకు అద్భుతమైన సంరక్షణ లభించడం వల్లే 89 ఏళ్లు బతికిందని అతను చెబుతున్నారు. బిజులీకి దంతాలు ఊడిపోవడం వల్ల ఏమి తినలేక పోయేదని, వండిన అన్నం, సోయాబీన్స్, అధిక ప్రొటీన్లు మాత్రమే తినిపించినట్లు డా. శర్మ, బిజులీ ప్రసాద్ తెలిపారు. ఈ కారణంగానే బిజులీ ప్రసాద్ జీవితకాలం మరింత పెరిగిందని వివరించారు.

### 550 ఏళ్ల తరువాత

## అయోధ్య ఆలయంలో కొలువుతీరనున్న రాముడు



అలీగఢ్: వచ్చే ఏడాది అయోధ్యలోని భవ్యమందిరంలో 550 ఏళ్ల తర్వాత రాముడు కొలువుతీరనున్నారని, నరేంద్ర మోదీ పాలనలో ప్రజలంతా ఈ విషయమై ఎంతో ఆనందంగా ఉన్నారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కల్యాణ్ సింగ్ రెండవ వర్ధంతి సందర్భంగా అలీగఢ్‌లో సోమవారంనాడు జరిగిన 'హిందూ గౌరవ్ దివస్'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2024లో రామాలయం ప్రారంభమయ్యే రోజు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామభక్తుల్లో ఆనందం వెల్లువిరు తుందని అన్నారు.

దివంగత కల్యాణ్ సింగ్‌కు అమిత్‌షా నివాళు లర్పిస్తూ, పేద ప్రజల పట్ల కల్యాణ్ సింగ్ ఎంతో ఆదరం చూపేవారని అన్నారు. ఎలాంటి నిరసనలు, రక్తపాతానికి లేకుండా రామాలయ నిర్మాణా నికి ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయడం చూసి కల్యాణ్‌సింగ్ ఎంతో ఆనందించారని, రామ జన్మ భూమి ఉద్యమానికి ఒక దిశానిర్దేశం చేయా లని కల్యాణ్ సింగ్ అభిలషించే వారని, ఆ స్ఫూర్తి ని మోదీ ముందుకు తీసుకువెళ్లారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రామ మందిర నిర్మాణాన్ని విస్మరిస్తూ, ఎప్పటికప్పుడు వాయిదాలు వేస్తూ పోయిందని, కానీ సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఆలయానికి మోదీ శంకుస్థాపన చేశారని అన్నారు.

### వాజ్‌పేయి పార్కు పేరును

## కోకోనట్ పార్కుగా మార్పు



పాట్నా: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి పేరుతో ఉన్న పార్కును కోకోనట్ పార్కుగా మార్చారు. దీనిపై బీజేపీ మండిపడింది. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. కంకర్‌బాగ్ ప్రాంతంలో ఉన్న అటల్ బిహారీ వాజ్‌పేయి పార్కు పేరును కోకోనట్ పార్క్‌గా ఆ రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ మార్చారు. ఈ పేరు మార్పు సోమవారం నుంచి అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఒక శిలాఫలకాన్ని ఆ పార్కులో ఏర్పాటు చేశారు. కాగా, కంకర్‌బాగ్ ప్రాంతంలో ఉన్న పార్కును గతంలో కొబ్బరి పార్క్‌గా పిలిచేవారు. అయితే 2018 ఆగస్టు 16న వాజ్‌పేయి చనిపోగా ఆ పార్కు పేరును అటల్ బిహారీ వాజ్‌పేయి పార్కుగా నాటి బీహార్ ప్రభుత్వం మార్పు చేసింది. అయితే బీహార్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న జేడీ(యూ), ఆర్జేడీ నేతృత్వంలోని ప్రభుత్వం తాజాగా ఆ పార్కు పేరును మరోసారి మార్చింది. అటల్ బిహారీ వాజ్‌పేయి పార్కు పేరును పాత పేరైన కోకోనట్ పార్కుగా తిరిగి నామకరణం చేసింది. ఈ మేరకు కొత్త శిలాఫలకాన్ని పార్కులో ఏర్పాటు చేశారు. అయితే పార్కు ప్రవేశం వద్ద వాజ్‌పేయి పేరు ఉన్న బోర్డు, లోపల ఉన్న ఆయన విగ్రహంలో ఎలాంటి మార్పులు చేయలేదు.

మరోవైపు పార్కు పేరు మార్పుపై బీజేపీ మండిపడింది. సీఎం నితీశ్ కుమార్ ఒకవైపు వాజ్‌పేయి స్మారకానికి పూలమాలలు వేయగా మరోవైపు ఆయన మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ ఏకంగా ఆ పార్కు పేరును మార్చారని విమర్శించింది.

## హింసాత్మక ఘటనపై 'సుప్రీం'కు నివేదికను సమర్పించిన మిట్టల్ కమిటీ

ఢిల్లీ : మణిపూర్ హింసాకాండపై రిటైర్డ్ జస్టిస్ గీతా మిట్టల్ కమిటీ నివేదిక సమర్పించిందని సుప్రీంకోర్టు తెలిపింది. హింసాత్మక సంఘటనకు సంబంధించి మిట్టల్ కమిటీ మూడు నివేదికలను సమర్పించిందని సుప్రీంకోర్టు వెల్లడించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను నివేదికను పరిశీలించి.. ఈ విషయంలో సహకరించాలని సర్వోన్నత న్యాయస్థానం కోరింది. మణిపూర్ హింసాకాండపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపిన విషయం తెలిసిందే. విచారణ సందర్భంగా ముగ్గురు మాజీ మహిళా న్యాయమూర్తులతో కూడిన కమిటీని నియమించింది. ఈ కమిటీకి మణిపూర్‌లో హింసాకాండ బాధిత ప్రజల కోసం నిర్వహిస్తున్న సహాయ, పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించి నివేదికను సమర్పించే బాధ్యతను అప్పగించింది.

జమ్మూ కాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి గీతా మిట్టల్‌ను కమిటీకి చైర్మన్‌గా నియమించారు. కమిటీలో జస్టిస్ (రిటైర్డ్) పీ జోషి, జస్టిస్ (రిటైర్డ్) ఆశా మీనన్ సైతం ఉన్నారు.

## కొండచరియలు విరిగిపడడంతో పసిబాబుతో సహా ఇద్దరు మహిళలు మృతి

డెహ్రాడూన్: పార్కింగ్ స్థలంలో నిలిచి ఉన్న కార్లపై కొండచరియలు విరిగి పడ్డాయి. ఈ నేపథ్యంలో ఒక కారులో చిక్కుకున్న పసిబాబుతో సహా ఇద్దరు మహిళలు మరణించారు. ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సోమవారం చంబా పోలీస్ స్టేషన్ సమీపంలోని ట్యాక్సీ స్టాండ్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కొండరాళ్లు, మట్టి కింద పలు వాహనాలు చిక్కుకున్నాయి. శిథిలాల నుంచి ఒక కారును బయటకు తీశారు. నాలుగు నెలల శిశువు, ఇద్దరు మహిళలు అందులో నలిగి మరణించినట్లు గుర్తించారు. మృతదేహాలను వెలికి తీశారు. మృతులను 30 ఏండ్ల పూనమ్ ఖండూరి, ఆమె నాలుగు నెలల కుమారుడు, 32 ఏండ్ల వదిన సరస్వతీ దేవిగా పోలీసులు గుర్తించారు. కాగా, విరిగిన కొండచరియల కింద చిక్కుకున్న పలు వాహనాలను వెలికి తీసేందుకు రెస్క్యూ బృందాలు ప్రయత్నిస్తున్నాయి. జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తులిప్ గార్డెన్



శ్రీనగర్ : భూతల స్వర్గం కశ్మీర్‌కు మరో అందం శ్రీనగర్‌లో ఉన్న ఇందిరా గాంధీ స్మారక తులిప్ గార్డెన్ ఇంద్ర ధనస్సు నేలపైకి వచ్చి, భూమిపై తివాచీ పరిచినట్లు రంగు రంగుల పూలతో పర్యాటకులను కనువిందు చేస్తుంటుంది. రంగురంగుల విరులను చూసేందుకు ఏటా లక్షల మంది పర్యాటకులు శ్రీనగర్‌కు క్యూ కడుతుంటారు. కాగా, తాజాగా ఈ గార్డెన్ అరుదైన ఘనత సాధించింది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. 68 రకాలకు చెందిన 1.5 మిలియన్ల తులిప్ పువ్వులతో ఆసియాలో అతిపెద్ద గార్డెన్‌గా ఈ ఘనత సాధించింది. శ్రీనగర్‌లోని తులిప్‌తోట.. ఆసియాలోనే అతి పెద్దది. దాల్ సరస్సు తీరానా జబర్వాన్ కొండల మధ్య విస్తరించి ఉన్న ఈ తోట ప్రకృతి అందాలకు కేరాఫ్‌గా నిలుస్తోంది. ఈ భూలోక స్వర్గాన్ని చూసేందుకు ఏటా లక్షల మంది పర్యాటకులు శ్రీనగర్‌కు క్యూ కడుతుంటారు. దేశ, విదేశాల నుంచి భారీగా తరలివస్తుంటారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా నగరాల్లో తులిప్ పూల గార్డెన్‌లు ఉన్నాయి. అయితే శ్రీనగర్‌లోని తులిప్ గార్డెన్ మాత్రం ఆసియా ఖండంలోనే అతిపెద్దది. ఈ గార్డెన్ విస్తీర్ణం ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 30 హెక్టార్‌లు ఉంది. అదేవిధంగా ప్రతి ఏడాది వసంత రుతువు ప్రారంభంలో తులిప్ ఫెస్టివల్ పేరుతో ఉత్సవాలను కూడా నిర్వహిస్తారు. శ్రీనగర్ టూరిజం ప్రకారం, కశ్మీర్ లోయలో పూల పెంపకం, పర్యాటకాన్ని పెంచే లక్ష్యంతో ఈ పార్క్‌ను 2007లో ప్రారంభించారు.

# చంద్రుడిపై కూలిపోయిన లూనా 25..

## రష్యా ప్రయోగం విఫలం

మాస్కో: రష్యాకి చెందిన అంతరిక్ష పరిశోధన సంస్థ రోస్కోమస్ ప్రయోగించిన లూనా 25 శాటిలైట్ ప్రయోగం విఫలమైంది. రష్యా ప్రయోగించిన లూనా 25 ఉపగ్రహం చంద్రుడిపై కూలిపోయింది. ఈ మేరకు రష్యా స్పేస్ ఏజెన్సీ రోస్కోమస్ ఓ ప్రకటనలో పేర్కొంది. తాము ప్రయోగించిన ఉపగ్రహం ప్రీ-ల్యాండింగ్ కక్ష్యలోకి ప్రవేశపెట్టగా, ఏదో సాంకేతిక లోపం తలెత్తినట్టుగా రష్యా ఇంతకుముందు ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా తాజాగా లూనా 25 కూలిపోయిందని రష్యా స్పేస్ ఏజెన్సీ అదివారం అధికారికంగా ప్రకటించింది.

ఆగస్టు 19, 20వ తేదీల్లోనే లూనా 25ని గుర్తించడానికి అలాగే ఆ ఉపగ్రహంతో సంబంధాలు ఏర్పరుచుకోవటానికి రష్యా స్పేస్ ఏజెన్సీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఊహించని విధంగా మరో కక్ష్యలోకి ప్రవేశించిన లూనా 25.. చంద్రుడిపై కూలిపోవడంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి అని వెల్లడించింది. ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన వ్యోమ నౌక ఆగస్టు 21న చంద్రుడిపై దిగాల్సి ఉండగా.. శనివారం ఉదయం 11.57 గంటలకు ప్రీ ల్యాండింగ్ కక్ష్యలోకి ప్రవేశించే క్రమంలోనే పరిస్థితి అదుపు తప్పినట్టు రష్యన్ స్పేస్ ఏజెన్సీ ప్రకటించింది.

ఈ ప్రయోగం ఎందుకు విఫలమైంది, ఎలాంటి సాంకేతిక లోపాలు అందుకు కారణమయ్యాయి అనే విషయంలో ఎలాంటి తొందరపాటు ప్రకటనలు చేయకుండా జాగ్రత్తపడిన రోస్కోమస్.. ప్రయోగం ఎందుకు విఫలమైంది అనే విషయంలో దర్యాప్తు చేపట్టనున్నట్టు స్పష్టంచేసింది.

1976 నాటి లూనా 24 ప్రయోగం తరువాత రష్యా మూన్ మిషన్ చేపట్టలేదు. 47 ఏళ్ల తరువాత చంద్రుడిపైకి రష్యా చేపట్టిన తొలి ప్రయోగం ఇదే. లూనా అనే పదం లూనార్ నుంచి వచ్చింది. రష్యా అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రణాళికల ప్రకారం సోమవారం .. ఆగస్టు 21న చంద్రుడి దక్షిణ ధృవంపై లూనా 25 సురక్షితంగా దిగాల్సి ఉంది. కానీ లూనా 25 చంద్రుడిపై కూలిపోవడంతో రష్యా ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి చేసిన ఈ ప్రయోగంలో విజయం సాధించలేకపోయింది.

ప్రపంచ అంతరిక్ష పరిశోధన చరిత్రలోనే 1957లో రష్యా తొలిసారిగా స్పుత్నిక్ 1 పేరుతో శాటిలైట్ ప్రయోగించింది. ఆ తరువాత మరో నాలుగేళ్లకు తొలిసారిగా మానవుడిని అంతరిక్షంలోకి పంపించి మరో ఘనతను సొంతం చేసుకుంది. అప్పటి నుండి అంతరిక్ష పరిశోధన రంగంలో పైచేయి సాధిస్తూ తన అధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తోన్న రష్యా చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రయోగానికి ఇప్పుడు ఇలాంటి పరిస్థితి ఎదురవడం ఒక రకంగా ఇబ్బందికరమైన పరిణామమే అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### లూనా 25 బడ్జెట్

లూనా 25 మిషన్ సుమారు 2000 కోట్ల అమెరికా డాలర్ల బడ్జెట్‌తో చేపట్టారు. ఈ మొత్తంలో వ్యోమనౌక అభివృద్ధి, ప్రయోగ కార్యకలాపాలు, మిషన్ నియంత్రణ, చంద్రుని నుండి తిరిగి వచ్చిన డేటా యొక్క శాస్త్రీయ విశ్లేషణతో సహా అనేక రకాల వ్యయాలు ఉంటాయి. లూనా 25 యొక్క ప్రాథమిక లక్ష్యం చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతాన్ని అన్వేషించడం. ఈ అంతరిక్ష నౌకలో స్పెక్ట్రోమీటర్లు, కెమెరాలతో సహా అత్యాధునిక శాస్త్రీయ పరికరాలను అమర్చారు, ఇది చంద్రుని ఉపరితల కూర్పును విశ్లేషించడానికి, అధిక-రిజల్యూషన్ చిత్రాలను సంగ్రహించడానికి వీలు కల్పిస్తుంది. భారత్ కూడా చంద్రయాన్-3తో చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటి వరకు రష్యా, అమెరికా, చైనా మాత్రమే చంద్రుడిపై సురక్షితంగా దిగాయి.



# గూగుల్ ప్లే స్టోర్‌లో 43 డేంజర్ యాప్స్..

- డిలీట్ చేయాలని యూజర్లకు గూగుల్ వార్నింగ్




ప్రపంచంలో గూగుల్ ప్లే స్టోర్ అతి పెద్ద యాప్స్ పంపిణీ ప్లాట్‌ఫామ్స్‌లో ఒకటని తెలుసు. ఇందులో దాదాపుగా 30 లక్షల యాప్స్, గేమ్స్ ఉన్నాయి. గూగుల్ ప్లే స్టోర్ సొంతంగా పాపులారిటీని పెంచుకుంటూ వస్తోంది. తాజాగా ఈ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. గూగుల్ ప్లే స్టోర్‌లో హానికర యాప్స్, పాలసీలను ఉల్లంఘించే యాప్స్‌ను తొలగించనున్నట్లు తెలిపింది. తాజాగా 43 హానికర యాప్స్2ను తొలగిస్తున్నట్లు గూగుల్ ప్లే స్టోర్ వెల్లడించింది. గూగుల్ యూజర్లు కూడా తమ ఫోన్లలో ఆ 43 యాప్స్‌ను తొలగించాలని సూచించింది. ఆ యాప్స్ ఫోన్ బ్యాటరీ లైఫ్ ను తినేస్తున్నాయని, అంతేకాకుండా యూజర్ల డేటాను కూడా దొంగిలిస్తున్నట్లు గూగుల్ ప్లే స్టోర్ తెలిపింది. యూజర్ల స్మార్ట్ ఫోన్లు టర్న్ ఆఫ్ అవ్వంగానే ఆ 43 యాప్స్ ఎక్కువగా యాడ్స్‌ను లోడ్ చేస్తున్నట్లు గూగుల్ గుర్తించింది. ఆ చర్య గూగుల్ ప్లే స్టోర్ పాలసీకి విరుద్ధమని ప్లేస్టోర్ తెలిపింది. ఇప్పటి వరకూ ఈ యాప్స్ 25 లక్షల రెట్లు డౌన్లోడ్ అయినట్లు గూగుల్ ప్లే స్టోర్ వెల్లడించింది.

చాలా యాప్స్ గూగుల్ ప్లే స్టోర్ పాలసీలను ఉల్లంఘిస్తున్నాయని ప్రముఖ మొబైల్ రీసెర్చ్ టీం మైకేఫే తెలిపింది. కొన్ని యాప్స్ ఇప్పటికే ప్లే స్టోర్ నుంచి తొలగించబడ్డాయి. మరికొన్ని యాప్స్‌లను డెవలపర్స్ అప్‌డేట్ చేసినట్లు గూగుల్ వివరించింది. యూజర్ల తమ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకుంటే వాటిని వెంటనే డిలీట్ చేయాలని గూగుల్ సూచన చేసింది.

తాజాగా టీవీ, డీఎంటీ ప్లేయర్స్, మ్యూజిక్ డెవలపర్స్, న్యూస్, యాడ్స్ వంటి 43 యాప్స్‌ను గూగుల్ ప్లే స్టోర్ తొలగించినట్లు ప్రకటించింది. ట్రస్టెడ్ డెవలపర్స్ నుంచి ఆ యాప్స్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని, ఒక వేళ ఇన్‌స్టాల్ చేసుకునే ముందు పర్మిషన్లు అన్నింటినీ జాగ్రత్తగా ఇవ్వాలని మైకేఫ్ హెచ్చరించింది.

# బంగ్లాదేశ్‌లో లక్షకుచేరుకున్న డెంగ్యూ కేసులు



బంగ్లాదేశ్‌లో, డెంగ్యూ పాజిటివ్ కేసులు ఈ ఏడాది 99,994కి చేరాయి, రాత్రికి రాత్రే 2134 తాజా కేసులు నమోదయ్యాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీస్ ప్రకారం, ఈ సంవత్సరం డెంగ్యూ వ్యాధితో 476 మరణాలు నమోదయ్యాయి, 2000లో డెంగ్యూ కనుగొనబడినప్పటి నుండి ఒక సంవత్సరంలో అత్యధిక మరణాలు నమోదయ్యాయి. ఆగస్టు సెప్టెంబర్‌లను సాధారణంగా డెంగ్యూ వ్యాధికి పీక్ నెలలుగా పరిగణిస్తారు కానీ గరిష్ట కాలం నిపుణుల అభిప్రాయం ప్రకారం గతేడాది నవంబర్ వరకు పొడిగించారు.

ఈ ఏడాది అధిక సంఖ్యలో ఏడిస్ దోమలు పెరుగుతున్నందున డెంగ్యూ వ్యాప్తి నవంబర్ వరకు పొడిగించవచ్చని వారు అంచనా వేశారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో వర్షపు వాతావరణం పొడిగించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

కీటక శాస్త్రవేత్తలతో సహా ఆరోగ్య నిపుణులు డెంగ్యూ కేసులు, మరణాలు ఈ సంవత్సరం అన్ని మునుపటి రికార్డులను మించిపోతాయని భయపడ్డారు, ఎందుకంటే కేసులు, మరణాల సంఖ్య పెరుగుతూనే ఉంది, ఇది భయంకరమైన ధోరణిని సూచిస్తుంది. రాబోయే నెలలో డెంగ్యూ పరిస్థితి మరింత దిగజారుతుందని, అన్ని రకాల దోమలపై పెద్దఎత్తున ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులను కోరారు. DGHS ప్రకటన ప్రకారం, మొత్తం డెంగ్యూ పాజిటివ్ కేసులలో, 37,640 మహిళలు, 62,354 మంది పురుషులు కాగా, డెంగ్యూ భారీన పడ్డి 272 మంది మహిళలు, 204 మంది పురుషులు మరణించారు.

# దక్షిణ కాలిఫోర్నియాలో' 5.1 తీవ్రతతో భూకంపం

దక్షిణ కాలిఫోర్నియాలో ఆదివారం మధ్యాహ్నం భూకంపం సంభవించింది, దీని కారణంగా 5.1 ప్రాథమిక తీవ్రతతో ఈ ప్రాంతాన్ని చుట్టుముటింది. ఈ సమాచారం 85 జియోలాజికల్ సర్వే నుండి వచ్చింది. ఈ ప్రాంతంలోని నివాసితులు ఉష్ణమండల తుఫాను హిల్లరీకి సిద్ధమవుతున్న సమయంలో భూకంపం సంభవించింది. అమెరికా జియోలాజికల్ సర్వే సంస్థ పేర్కొంది. ఈ భూకంప కేంద్రం వెంచూరా, శాంటా బార్బర మధ్య ఒజైలో వద్ద ఉన్నట్లు గుర్తించారు. ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం లేదని వెల్లడించారు. ఈ భూప్రకంపనలను లాస్ ఏంజెలెస్ సమీప ప్రాంతాల్లోనూ గమనించారు. ఆ తర్వాత కూడా 3.1, 3.6 తీవ్రతతో మరో రెండు ప్రకంపనలు వచ్చినట్లు గుర్తించారు. మరోవైపు హిల్లరీ తుపాను కారణంగా దక్షిణ కాలిఫోర్నియాలోని చాలా చోట్ల కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 2.6కోట్ల మంది ఈ తుపాను దెబ్బకు ప్రభావితమయ్యారు. గత 84 ఏళ్లలో రాష్ట్రాన్ని ఈ స్థాయి తుపాను తాకలేదు. లాస్‌ఏంజెలెస్, ఎడారి ప్రాంతాలైన డెత్‌వ్యాలీ, పామ్ స్ప్రింగ్స్‌లో వరదలు వచ్చేలా చేసింది. దీంతో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఇప్పటికే ఫెడరల్ ప్రభుత్వ సాయం అందించాలని అధ్యక్షుడు జోబైడెన్ పేర్కొన్నారు.

### ట్రంప్ నోట అదే మాట..

# అధికారంలోకి వస్తే.. భారత్‌పై ప్రతీకార పన్ను

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి విషం కక్కాడు. తాను తిరిగి అధికారంలోకి వస్తే అధ్యక్ష పదవీ చేపడితే.. భారత్‌పై పన్నులు ఉంటాయని హెచ్చరించారు. అమెరికాకు చెందిన ఉత్పత్తులపై భారత్ అధికంగా ట్యాక్స్ వేస్తుందని ఆరోపించారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నన్ను గెలిపించి అధికారంలోకి తీసుకొస్తే... భారత్‌పై ప్రతీకార పన్నును విధిస్తాను అని ట్రంప్ హెచ్చరించారు. 2019లో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో భారత్‌ను ఆయన టారిఫ్ కింగ్ అని పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే భారత్‌కు జీఎస్‌పీని రద్దు చేశారు. దీంతో భారత మార్కెట్లలోకి సమాన, హేతుబద్ధ సంధానత లభించలేదని ఆయన ఆరోపించారు.



తాజాగా హార్లే డేవిడ్ సన్ లాంటి అమెరికా ఉత్పత్తులపై భారతదేశం పెద్ద మొత్తంలో టారిఫ్ విధించింది. అక్కడ 100, 150, 200 శాతం పన్నులు ఉన్నాయి. ఇలా అయితే అక్కడ తమ కంపెనీలు ఎలా వ్యాపారం చేయగలవు.. అక్కడికి వెళ్లి ప్లాంట్ నిర్మిస్తే.. టారిఫ్ ఉండవు.. అలా చేయాలని భారత్ కోరుకుంటుందని ట్రంప్ అన్నారు. అమెరికాకు చెందిన వస్తువులకు భారత దేశం 200 శాతం పన్ను వసూల్ చేస్తే.. వారి ఉత్పత్తులకు సుంకం వేయొద్దా అని అడిగారు. అమెరికా కంపెనీలు పన్ను కడుతున్నాయని.. భారత దేశం కూడా కట్టాల్సిందేనని వివరించారు.

భవిష్యత్‌లో జరిగే డిబేట్లకు కూడా హాజరుకాబోనని, ప్రైమరీ డిబేట్‌కు పాల్గొనబోనని ట్రంప్ వివరించారు. తాను ఎవరో అందరికీ తెలుసు అని.. అందువల్ల చర్చ చేపట్టాల్సిన అవసరం లేదన్నారు.